RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,286 | పేజీలు -12 | మంగళవారం - 10 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



హైదరాబాద్‌పై కాలుష్య పంజా.. ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!

- హైదరాబాద్‌ను వణికిస్తున్న వాయు కాలుష్యం
- ప్రమాదకరంగా 410కి చేరిన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్
- ఐటీ కారిడార్‌లోని పలు ప్రాంతాల్లో అత్యధిక కాలుష్యం
- సాధారణం కంటే నాలుగు రెట్లు పెరిగిన పీఎం 2.5 స్థాయిలు
- వాహనాలు, నిర్మాణాలే ప్రధాన సమస్యగా గుర్తింపు

ఆడబిడ్డలారా.. నిలబడండి.. నిలదొక్కుకోండి

పారిశ్రామిక వేత్తలుగా మారండి

చింపిరి గడ్డం వేసుకుని కేటీఆర్ ఊరూరా తిరుగుతున్నారు: రేవంత్

- సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్
- పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో.. ఏమిచ్చారో అడగండిత
- ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు 3.5 లక్షల పెన్షన్లు మంజూరు చేశాం
- మహిళలు వ్యాపారవేత్తలు కావాలి.. పారిశ్రామికవేత్తలు కావాలి
- కోటి మంది ఆడబిడ్డలు కోటీశ్వరులను చేస్తే నా జన్మధన్యం
- మీరే నా కుటుంబం.. నా ఆత్మబంధువులు

మా ఆడపడుచుల ఆశీర్వాదంతోనే ఇంత ఉన్నత స్థానానికి ఎదిగా



హైదరాబాద్: ప్రజలు తనకు అడిగినదానికంటే ఎక్కువ ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. "దీపావళి పండుగ ఉన్నా.. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాలని ఇక్కడికి వచ్చిన ఆడపడుచులందరికీ ధన్యవాదాలు. మీరే నా కుటుంబం.. నా ఆత్మబంధువులు. మా ఆడపడుచుల ఆశీర్వాదంతోనే ఇంత ఉన్నత స్థానానికి ఎదిగా. అడిగినదానికంటే మిగతా 2 లో




పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా

అరెస్ట్ చేశారు: కేటీఆర్

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం
- రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి

తీవ్ర స్థాయికి చేరిన వాయు కాలుష్యం.. ఊపిరి పీల్చుకోవడానికి ఢిల్లీవాసుల అవస్థలు



దీపావళి మరుసటి రోజే ఢిల్లీలో 'సివియర్' కేటగిరీకి పడిపోయిన గాలి నాణ్యత

ఉదయం వేళ 483కి చేరిన ఢిల్లీ సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

కళ్ల మంటలు ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు



బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్ హసీనా తొలి అడుగు..

కొత్త పాస్‌పోర్టు కోసం దరఖాస్తు!

షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు

కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు

ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరపు న్యాయవాదుల లేఖ

పాస్‌పోర్టు అవసరం లేదని, భారత్ ఆమెను అప్పగించాలంటున్న బంగ్లా ప్రభుత్వం



పార్లమెంట్ ప్రోరోగ్‌లో రికార్డు జాప్యం.. ప్రత్యేక భేటీ కోసమేనా?

88 రోజులుగా ముగియని పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

2008 నాటి రికార్డును అధిగమించిన కేంద్ర ప్రభుత్వం

స్వల్ప నోటీసుతో సభను మళ్లీ సమావేశపరిచే అవకాశం

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే ఈ వ్యూహమని ఊహాగానాలు

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

ఏపీ, తెలంగాణలో వర్షాలు!

- ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం
- తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన
- తెలంగాణలో క్రమంగా పెరుగుతున్న చలి తీవ్రత, పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- కోస్తాంధ్ర, రాయలసీమలో ఉరుములతో కూడిన వర్షాలు!
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం



అమరావతి/హైదరాబాద్: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. మిగతా 2 లో


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన

- కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం
- కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ



హైదరాబాద్: కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, మిగతా 2 లో



ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం.. ఇది సుపరిపాలనకు దక్కిన గౌరవం: సీఎం చంద్రబాబు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం
- ఇది తన ప్రభుత్వ సుపరిపాలనకు లభించిన ఆమోదమన్న సీఎం చంద్రబాబు
- 2024 సాధారణ ఎన్నికల కంటే ఇప్పుడు ఆదరణ మరింత పెరిగిందని వెల్లడి
- అనేక జిల్లాల్లో వైసీపీకి ప్రజా మద్దతు పూర్తిగా కరవైందని వ్యాఖ్య

మేం ప్రజలను నమ్ముకున్నాం..

వాళ్లు నేరాలను నమ్ముకున్నారు

తమ సుపరిపాలన, అభివృద్ధి పనులకే ఈ విజయం నిదర్శనమని వెల్లడి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెలిపిన సీఎం
- గొడ్డలి పార్టీ హింసా రాజకీయాలను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని విమర్శ
- ఎన్నికలను అడ్డుకునేందుకు విపక్షం చేసిన కుట్రలను సుప్రీంకోర్టు తిప్పికొట్టిందన్న సీఎం
- తుపానుల సమయంలోనూ ప్రజాసేవకే ప్రాధాన్యమిచ్చామన్న చంద్రబాబు



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయం తమ సుపరిపాలనకు, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తూ, భరోసా ఇస్తున్న తమ ప్రభుత్వానికే ప్రజలు మద్దతుగా నిలిచారని, రాజకీయ పార్టీకి ఇంతకంటే పెద్ద రివార్డు ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మార్కాపురంలో 21కి 21, అనకాపల్లిలో మిగతా 2 లో

రాష్ట్రంలో అగ్నిప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆరా.. అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



- రాజాంలో టపాసుల వల్ల దగ్ధమైన ఆటోమొబైల్ షోరూం
- గన్నవరం, తిరువూరులోనూ అగ్నికి ఆహుతైన దుకాణాలు
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశం

అమరావతి: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సంభవించిన అగ్నిప్రమాద ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. విజయనగరం జిల్లా రాజాంతో పాటు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

ఆడబిడ్డలారా.. నిలబడండి.. నిలదొక్కుకోండి.
పారిశ్రామిక వేత్తలుగా మారండి

హైదరాబాద్: ప్రజలు తనకు అడిగినదానికంటే ఎక్కువ ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. "దీపావళి పండుగ ఉన్నా.. నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పాలని ఇక్కడికి వచ్చిన ఆడపడుచులందరికీ ధన్యవాదాలు. మీరే నా కుటుంబం.. నా ఆత్మబంధువులు. మా ఆడపడుచుల ఆశీర్వాదంతోనే ఇంత ఉన్నత స్థానానికి ఎదిగా. అడిగినదానికంటే ఎక్కువ మీరు నాకు అందించారు. ఇక జీవితంలో నేను ఆశించేది ఏమీ లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళతానని మాట ఇస్తున్నా. 70 లక్షల మంది ఆడబిడ్డలు మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరారు. 2034 నాటికి కోటి మంది సభ్యులు కావాలి... కోటి మందిని కోటీశ్వరులను చేయాలనేదే మా లక్ష్యం. ఏమీ ఆశించకుండా ఇంటిల్లిపాది అవసరాన్ని చూసుకునేది ఆడబిడ్డనే. ఆడబిడ్డ చేతిలో పెత్తనం ఉంటేనే ఇల్లు బాగుపడుతుంది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యూనిఫామ్ కుట్టుపని మహిళలకే అప్పగించాం. ప్రతి ఏటా 15 నుంచి 20 కోట్ల రూపాయల వ్యాపారాన్ని మహిళలు చేసుకోగలుగుతున్నారు. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో భాగస్వాములను చేశాం. సచివాలయం సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ ఆడబిడ్డలకు అప్పగించాం. 34 నెలల్లో మహిళలకు 79 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను అభినందిస్తున్నా. ఈ రోజు 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తే అందులో ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు 3.5 లక్షల పెన్షన్లు మంజూరు చేశాం. నేత, గీత కార్మికులకు కొత్త పెన్షన్లు సాచ్యురేషన్ మోడ్ లో మంజూరు చేశాం. మీ ధైర్యం ఇందిరమ్మ ఇండ్లు.. మీ ధైర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు. ప్రతి రోజు 37 లక్షల మంది ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఆడబిడ్డల కోసం ఆర్టీసీకి నగదు చెల్లించి లాభాల బాటలోకి తీసుకొచ్చాం. ఏ ముఖ్యమంత్రి అయినా సన్న బియ్యం ఇవ్వాలన్న ఆలోచన చేశారా? మీ సంతోషమే నా సంతోషం. మీకోసమే నేను కష్టపడుతున్నా. మా ఆడబిడ్డల ఆశీర్వాదమే నాకు శక్తి. అందుకే మీ మధ్య నా పుట్టినరోజు జరుపుకోవాలని వచ్చా. మహిళలు వ్యాపారవేత్తలు కావాలి.. పారిశ్రామికవేత్తలు కావాలి. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే కోటి మంది ఆడబిడ్డలు కోటీశ్వరులను చేస్తే నా జన్మధన్యం. ఆడబిడ్డలకు సారెగా చీర పెట్టా. సొంత చెల్లెలిని ఇంటి నుంచి బయటకు గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్. ఆయన మహిళలను ఉద్ధరిస్తానని మాట్లాడుతున్నారు. చింపిరి గడ్డం వేసుకుని ఊరూరా తిరుగుతున్నారు. సొంత చెల్లెలే ఆయన ఘనకార్యం గురించి చెబుతుంది. పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో.. ఏమిచ్చారో అడగండి. మీ అన్నగా మీ తమ్ముడిగా సేవలందించే అవకాశం దేవుడు ఇచ్చాడు. ఆడబిడ్డలారా.. నిలబడండి.. నిలదొక్కుకోండి. పారిశ్రామిక వేత్తలుగా మారండి. బిడ్డలను చదివించుకోండి.. చదువే మీ జీవితాలను మారుస్తుంది. ఆడబిడ్డల్ని ఉన్నత చదువులు చదివించండి" అని తెలిపారు.

ప్రాజెక్టులన్నీ ఖాళీ అయ్యాయి..
సాగుకే కాదు.. తాగడానికీ నీళ్లు లేవు

వికారాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టులు, చెరువులు ఇప్పటికే అడుగంటుతున్నాయి. జూలై వరకు వర్షాలుండవు. కరువు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదముంది. ప్రాజెక్టులు ఖాళీ అవుతున్నాయి. ఉన్న నీళు తాగునీటి అవసరాలకే సరిపోవు. వరి పంట జోలికి పోయి నష్టపోవద్దు. నీరు తక్కువ అవసరమయ్యే ఆరుతడి పంటలే వేసుకోవాలి. స్ప్రింక్లర్లు, డ్రిప్పులతో నీరుపారించాలి. ప్రభుత్వం మీ మేలు కోరుతోంది. మీకు అండగా నిలవాలనుకుంటోంది. మీ మేలు కోరే సోదరుడిగా చెబుతున్నా జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేయండి సంక్రాంతి తర్వాత ప్రజా బలం కార్యక్రమంతో ప్రతీ గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తా.. కరువును మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొందాం. బావ, బామ్మర్దులు చెప్పే మాటలు వింటే మన్ను పోసి అంబలి కాచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హకీంపేట శివారులో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా ఇండస్ట్రియల్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

రేవంత్‌రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర్‌రావ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరితో కలిసి రైతు మేళాను ప్రారంభించారు. అనంతరం సీఎం ఆదర్శ రైతులు, రైతు శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. అంతకుముందు ఆరుతడి పంటలు సాగు చేస్తూ తాము సాధించిన ప్రగతి, లాభాల గురించి రైతులు తమ అనుభవాలు వివరించారు.

కేసీఆర్ పాలమూరుకు చేసిందేం లేదు..

'బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారు.. ఆ తర్వాత పాలమూరుకు వివిధ అవకాశాలు దక్కినా జిల్లా అభివృద్ధిలో ముందుకెళ్లలేదు. జిల్లా వాసులు ఐదారు సార్లు ఎమ్మెల్యేలుగా గెలిచినా మంత్రులుగా సముచిత స్థానం దక్కలేదు. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆనాడు విఠల్‌రావును కాదని 2009లో ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంటుకు పంపారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్, కొడంగల్, నారాయణ్‌పేట్ ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని అంతా అనుకున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగినా పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగు నీరు అందించాలన్న ఆలోచన చేయలేదు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవి' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

ప్రాణహితను పక్కన పెట్టి కాళేశ్వరం తెచ్చారు...

'కేంద్రం జాతీయ హోదా ఇస్తామన్నా లెక్కచేయక ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరం కట్టించారు. రూ.30 వేల కోట్లతో పూర్తవుతుందని నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రారంభించి సగం పనులు పూర్తి చేశాక మీరు పేరు, ఊరు మార్చి అంచనాలు మార్చారు. ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు తగలేసి నిండా ముంచారు. కాళేశ్వరం అవకతవకలపై మేం సీబీఐ విచారణకు ఆదేశిస్తే ఢిల్లీకి వెళ్లి మోదీ ముందు మోకరిల్లి సీబీఐ విచారణ జాప్యం చేయాలని కోరింది మీరు కాదా? ఆనాడు హరీశ్‌రావు తనను కాళేశ్వరరావు అని పొగిడించుకున్నారు.

ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి నీళ్లు ఎత్తితే నీళ్లు పారుతాయనుకుంటే మేడిగడ్డ ఎందుకు కట్టారు..? మూడు పంపులు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతది.. ఆ మాత్రం జ్ఞానం లేదా' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

స్పీకర్ గారూ.. చర్చకు అనుమతివ్వండి...


'ఈ వేదికగా స్పీకర్ గారిని ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.. డిసెంబర్‌లో ఎల్ నినో, కాళేశ్వరం, గోదావరి జలాలపై రెండు మూడు రోజుల చర్చకు అనుమతివ్వండి.. కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులను మొత్తం తెచ్చుకొని నిజాలు బయటపెట్టి తాట తీస్తాం. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కొడంగల్‌కు ఏం చేశారు? కృష్ణా రైల్వే లైన్‌ను అడ్డుకున్నది మీరు కాదా? సిమెంటు ఫ్యాక్టరీలు రాకుండా అడ్డుకున్నది ఈ ప్రాంత ప్రజలకు తెలియదా..? మా ప్రభుత్వం ఏర్పడ్డాక మక్తల్ నారాయణపేట ఎత్తిపోత పనులు వేగంగా జరుగుతున్నాయి.

కొడంగల్ బాగుపడుతుందని కడుపునిండా విషం పెట్టుకుని అవినీతి జరిగిందని విషం చిమ్ముతున్నారు. ఢిల్లీ నుంచి నోయిడా, ముంబై నుంచి పుణే వరకు ఎలాంటి అభివృద్ధి జరిగిందో.. హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి చేసి దేశానికే మోడల్‌గా తీర్చిదిద్దుతాం. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దుతున్నాం. రేర్ ఎడ్యుకేషన్ హబ్, రేర్ ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసుకుందాం. రూ.10 వేల కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించుకోబోతున్నాం' అని సీఎం రేవంత్ చెప్పారు.

ప్రజలు మిమ్మల్ని నమ్మరు..

'నాకు ప్రజల అభిమానం ఉందని నన్ను చూసి ఒకాయన గడ్డం పెంచుకున్నాడట.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే నక్క పులి కాదు.. గడ్డం పెంచుకున్నంత మాత్రాన నువ్వు రేవంత్ రెడ్డి కాలేవు.. పది జన్మలు ఎత్తినా నువ్వు కేటీఆర్ అవుతావు తప్ప రేవంత్ రెడ్డివి కాలేవు.. రేవంత్ రెడ్డి కావాలంటే కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకునే ధైర్యం ఉండాలి.. పిడుగులు మీదపడ్డా నమ్మినవాడి కోసం నిలబడే తెగువ ఉండాలి. ఆయనకు గడ్డం రావడానికి 50 ఏళ్లు పట్టింది.. బుద్ధి రావడానికి ఎన్నేళ్లు పడుతుందో. వేషాలు మార్చి.. భాష మార్చినా బుద్ధిరానంత వరకు తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మరు. కల్ల'ల్లి మాటలతో విషం కక్కుతున్న ఆ కుటుంబాన్ని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తేనే తెలంగాణ బాగుపడుతుంది' అని రేవంత్ అన్నారు.

అధికార బలంతో ఎన్నికలు గెలవొచ్చు..
ప్రజల విశ్వాసాన్ని కాదు!



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు అక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, తాజాగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లోనూ అదే విధంగా వ్యవహరించారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ తరహాలోనే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి పలు జిల్లాల్లో ఫలితాలను అడ్డగోలుగా తారుమారు చేశారని శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

చంద్రబాబు నైతికంగా ఓడిపోయారు

అధికార బలంతో చంద్రబాబు ఎన్నికల్లో గెలిచి ఉండొచ్చుని, కానీ నైతికంగా ఓడిపోయారని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. తమ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మనసులను గెలుచుకుందని పేర్కొన్నారు. అధికార బలంతో ఎన్నికలను గెలవొచ్చని, కానీ ప్రజల విశ్వాసాన్ని గెలవలేరని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయొచ్చేమో కానీ ప్రజల ఆకాంక్షలను అణచివేయలేరని స్పష్టం చేశారు.

మెరుగైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం పోరాటం కొనసాగిస్తాం

ఎన్ని అడ్డంకులు ఎదురైనా, దాడులు జరిగినా, నిర్బంధాలు విధించినా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వెనుకడుగు వేయకుండా పోరాడిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో తమ పోరాటాలను మరింత దృఢంగా కొనసాగిస్తామని ప్రకటించారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు.. ప్రతి పౌరుడి హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. మెరుగైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులతో దృఢమైన నమ్మకం, అచంచల విశ్వాసంతో ఈ ప్రయాణం ముందుకు సాగుతుందని వైఎస్ జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు: కేటీఆర్

హైదరాబాద్: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు.మరోవైపు, పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా ఖండించారు. ప్రతిపక్ష నేతలను అకారణంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పార్టీ నేతలు స్పష్టం చేశారు.

మేం ప్రజలను నమ్ముకున్నాం..
వాళ్లు నేరాలను నమ్ముకున్నారు

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయం తమ సుపరిపాలనకు, అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి పౌరుడికి భద్రత కల్పిస్తూ, భరోసా ఇస్తున్న తమ ప్రభుత్వానికే ప్రజలు మద్దతుగా నిలిచారని, రాజకీయ పార్టీకి ఇంతకంటే పెద్ద రివార్డు ఏముంటుందని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడిన చంద్రబాబు, స్థానిక ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మార్కాపురంలో 21కి 21, అనకాపల్లిలో 24కి 24 జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. విశాఖ మేయర్ స్థానాన్ని 2.50 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో కట్టబెట్టారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే వారు అండగా ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి" అని అన్నారు. తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల వల్లే ఈ విజయం సాధ్యమైందని చంద్రబాబు వివరించారు. "సీమ కరవుకు చెక్ పెట్టేలా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశాం. వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి, మళ్లీ తొలిదశను ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చింది మేమే. పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకెళ్లాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర ఆకాంక్షలకు రెక్కలు తొడిగాం. ప్రజల కోరిక మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశాం" అని ఆయన గుర్తుచేశారు. ప్రతిపక్ష వైసీపీపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "మేం ప్రజల్ని, వారి నమ్మకాన్ని విశ్వసిస్తే, గొడ్డలి పార్టీ నేరాలను, ఘోరాలనే నమ్ముకుంది. ఎన్నికల్లో హింసను ప్రేరేపించింది. తీవ్రవాదుల తరహాలో హిట్ అండ్ రన్ రాజకీయాలు చేసింది. కానీ, హింసా రాజకీయాలను ప్రజలు ఎన్నడూ ఆమోదించరు. ఇదేమీ రాతియుగం కాదు.. రౌడీయిజం, డ్రామాలతో ప్రజా తీర్పును మార్చలేరని గొడ్డలి పార్టీ గుర్తించుకోవాలి" అని హెచ్చరించారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ అన్ని విధాలా ప్రయత్నించిందని చంద్రబాబు ఆరోపించారు. "బీసీ రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి అంశాలపై పిటిషన్లు వేసి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూశారు. కానీ, సుప్రీంకోర్టు వారి ప్రయత్నాలకు చెక్ పెట్టింది. 'వైసీపీ ట్రాప్‌లో పడబోం' అని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించే దుస్థితికి ఆ పార్టీ దిగజారింది" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు తుపాన్లు వస్తే ప్రజలను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం నిమగ్నమైందని, కానీ ప్రతిపక్షం కనీసం స్పందించలేదని, వారికి ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చంద్రబాబు విమర్శించారు. తాము ఎన్నికల కన్నా ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యం ఇచ్చామని, దీనిని ప్రజలు అర్థం చేసుకుని తమకు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనం..
ఇది సుపరిపాలనకు దక్కిన గౌరవం: సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ ప్రభుత్వ సుపరిపాలనకు, రెండున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "మంచి పరిపాలన మంచి రాజకీయాలకు దారితీస్తుంది (గుడ్ గవర్నెన్స్ లీడ్స్ టు గుడ్ పాలిటిక్స్)" అని తాను నిరంతరం విశ్వసిస్తానని, ఆ నమ్మకాన్ని ప్రజలు మరోసారి నిజం చేశారని అన్నారు. 2024 సాధారణ ఎన్నికలతో పోలిస్తే, స్థానిక ఎన్నికల్లో కూటమికి ప్రజల ఆదరణ మరింతగా పెరిగిందని చంద్రబాబు విశ్లేషించారు. అదే సమయంలో వైసీపీని ప్రజలు మరింతగా తిరస్కరించారని స్పష్టం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా, వర్గాలకు అతీతంగా ప్రజలంతా కూటమి వైపే నిలిచారని ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా, పోస్టల్ బ్యాలెట్ అయినా.. ప్రజలు కూటమికే మద్దతు పలికారని తెలిపారు. ముఖ్యంగా అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీకి ప్రజా మద్దతు పూర్తిగా కరవైందని ఆయన పేర్కొన్నారు. తుపాన్ల వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చిందని, తాము పడిన కష్టాన్ని ప్రజలు గుర్తించారని చంద్రబాబు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించారని అన్నారు. ఈ చారిత్రక విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ఆయన వినమ్రంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాష్ట్ర అభివృద్ధి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..
ఏపీ, తెలంగాణలో వర్షాలు!

అమరావతి/హైదదకాబాద్: బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది ఏర్పడవచ్చని అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. మరోవైపు, తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. ఈశాన్య దిశ నుంచి వీస్తున్న పొడి గాలుల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. హైదరాబాద్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17 నుంచి 19 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్, శంషాబాద్, మేడ్చల్, ఘట్‌కేసర్ వంటి శివారు ప్రాంతాల్లో ఉదయం వేళ దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. సాయంత్రం 5:30 తర్వాత చలి గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఇక ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 14-16 డిగ్రీలకు పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సాధారణం కన్నా 2-3 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. కొత్తగా ఏర్పడనున్న అల్పపీడనం ప్రభావంతో రానున్న రోజుల్లో వర్ష సూచనలు ఉన్నాయి. సోమవారం కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు కూడా వీయొచ్చు. తెలంగాణలోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడొచ్చని, సోమవారం తర్వాత వాతావరణం పొడిగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అల్పపీడనం ఏర్పడిన తర్వాత దాని కదలిక, తీవ్రతను బట్టి వర్షాల ప్రభావంపై స్పష్టత వస్తుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు అధికారిక ప్రకటనలను గమనిస్తూ, చలి నుంచి, ఆకస్మిక వర్షాల నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

పార్లమెంట్ ప్రోరోగ్‌లో రికార్డు జాప్యం..
ప్రత్యేక భేటీ కోసమేనా?

తఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసి 88 రోజులు గడిచినా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ సభలను ప్రోరోగ్ చేయకుండా కొనసాగించడం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది పార్లమెంట్ చరిత్రలోనే ఓ కొత్త రికార్డు. ఆగస్టు 13, 2026న లోక్‌సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడినప్పటికీ, సోమవారం నాటికి కూడా రాష్ట్రపతి వాటిని అధికారికంగా ముగించలేదు (ప్రోరోగ్ చేయలేదు). సాధారణంగా సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాక, రాష్ట్రపతి సభలను ప్రోరోగ్ చేస్తారు. కానీ అలా చేయకపోవడం వల్ల, కేవలం రెండు రోజుల స్వల్ప నోటీసుతో ప్రభుత్వం ఎప్పుడైనా సభలను తిరిగి సమావేశపరచవచ్చు. అదే కొత్త సెషన్ ప్రారంభించాలంటే కనీసం 14 రోజుల నోటీసు అవసరం. ఈ సౌలభ్యం కోసమే కేంద్రం ఉద్దేశపూర్వకంగా సమావేశాలను అధికారికంగా ముగించలేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో, మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన రాజ్యాంగ సవరణను ఆమోదింపజేసుకోవడానికే కేంద్రం ఈ వ్యూహాన్ని అనుసరిస్తోందన్న ఊహాగానాలు బలపడుతున్నాయి. లోక్‌సభ స్థానాలను ప్రస్తుత 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే డీలిమిటేషన్ ప్రక్రియతో ఈ బిల్లు ముడిపడి ఉంది. ఇదే తరహా రాజ్యాంగ సవరణ బిల్లు ఏప్రిల్ 17న జరిగిన బడ్జెట్ సెషన్ ప్రత్యేక సమావేశంలో లోక్‌సభలో తగినంత మెజారిటీ లభించక విఫలమైన విషయం తెలిసిందే. తంతగతంలో 2008లో 87 రోజుల పాటు సభలను ప్రోరోగ్ చేయకుండా కొనసాగించడమే ఇప్పటివరకు రికార్డుగా ఉండేది. ఇప్పుడు ఆ రికార్డు బద్దలైంది. సభలను ప్రోరోగ్ చేయడానికి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ లేదు, కాబట్టి ఇది నిబంధనల ఉల్లంఘన కాదు. అయితే, సభలను తిరిగి సమావేశపరిచే విషయంపై ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.తతంతంత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం: బండి సంజయ్

తహైదరాబాద్: కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అగ్నిప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆరా..
అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

అమరావతి: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సంభవించిన అగ్నిప్రమాద ఘటనలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. విజయనగరం జిల్లా రాజాంతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం, తిరువూరులలో చోటుచేసుకున్న ప్రమాద వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విజయనగరం జిల్లా రాజాంలోని ఒక ఆటోమొబైల్ షోరూమ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి టపాసులు ప్రమాదవశాత్తు షోరూమ్‌పై పడటంతో మంటలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ఈ ఘటనలో షోరూమ్ పూర్తిగా దగ్ధమై భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అదేవిధంగా, కృష్ణా జిల్లా గన్నవరంలో బాణసంచా కాలుస్తుండగా నిప్పురవ్వలు ఎగిరిపడి ఒక ఫర్నిచర్ దుకాణానికి మంటలు అంటుకున్నాయి. తిరువూరులోని మరో దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించి దుకాణం పూర్తిగా దెబ్బతింది. ఈ మూడు ఘటనల్లోనూ భారీగా ఆస్తి నష్టం జరగడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.

తీవ్ర స్థాయికి చేరిన వాయు కాలుష్యం..
ఊపిరి పీల్చుకోవడానికి ఢిల్లీవాసుల అవస్థలు

ఢిల్లీ: దీపావళి వేడుకలు ముగిసిన మరుసటి రోజే దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరింది. కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3 ఆంక్షలు అమల్లో ఉన్నప్పటికీ, నగరంలో గాలి నాణ్యత 'సివియర్' కేటగిరీకి పడిపోయింది. దట్టమైన విషపూరిత పొగమంచు నగరాన్ని పూర్తిగా కమ్మేసింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వివరాల ప్రకారం, ఉదయం 8.10 గంటల సమయానికి ఢిల్లీలో సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 483గా నమోదైంది. నగరంలోని 15 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ 400 మార్కును దాటింది. వివేక్ విహార్‌లో 445, బురారీ క్రాసింగ్‌లో 441, జహంగీర్‌పురిలో 442, రోహిణిలో 438 వరకు ఏక్యూఐ రికార్డైంది. ప్రైవేట్ స్విస్ సంస్థ ఐక్యూఎయిర్ ప్రకారం షాహ్దారా ప్రాంతంలో ఏక్యూఐ ఏకంగా 1,000 మార్కును దాటింది. ఈ కాలుష్యం కారణంగా రోడ్లపై విజిబిలిటీ భారీగా తగ్గింది. అక్షర్‌ధామ్ ఫ్లైఓవర్ నుంచి చూస్తే సమీపంలోని ఆలయం కూడా కనిపించనంతగా పొగమంచు పేరుకుపోయింది. ఐటీవో, ఢిల్లీ-నోయిడా సరిహద్దుల్లో వాహనదారులు ఉదయమే హెడ్‌లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. గాల్లోని విషతుల్య పొగల వల్ల ప్రజలు కళ్ల మంటలు, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలుష్య తీవ్రత దృష్ట్యా కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ స్టేజ్ 3 నిబంధనల ప్రకారం నిర్మాణ పనులను నిలిపివేసి, వాహనాలపై ఆంక్షలు విధించింది. ప్రైమరీ స్కూళ్లకు హైబ్రిడ్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ప్రతికూల వాతావరణం వల్ల పరిస్థితి మరింత క్షీణించే అవకాశం ఉందని హెచ్చరికలు వెలువడుతున్నాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోతో పాటు ముంబైలోని బాంద్రా, ఘాట్‌కోపర్ తదితర ప్రాంతాల్లోనూ గాలి నాణ్యత గణనీయంగా క్షీణించింది.

బంగ్లాదేశ్ తిరిగెళ్లేందుకు షేక్ హసీనా తొలి అడుగు..
కొత్త పాస్‌పోర్టు కోసం దరఖాస్తు!

ఢిల్లీ: భారత్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌కు చేరుకోవాలన్న లక్ష్యంతో కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి ఆమె తరపు న్యాయవాదులు లేఖ రాశారు. అయితే హసీనాను స్వదేశానికి రప్పించేందుకు పాస్‌పోర్టు అవసరం లేదని, భారత్ ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్టుబడుతోంది. దీంతో ఈ వ్యవహారం మరోసారి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చకు దారితీసింది. రాయిటర్స్ కథనం ప్రకారం.. హసీనా తరపు న్యాయవాదులు సోమవారం ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయానికి లేఖ పంపారు. గతంలో ఆమె పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డులను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొత్త పత్రాలు జారీ చేయాలని కోరారు. వీలైనంత త్వరగా దరఖాస్తును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. 2024 ఆగస్టులో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో అధికారం కోల్పోయిన తర్వాత హసీనా భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఆమె ఇక్కడే ఉంటున్నారు. హసీనాకు కొత్త పాస్‌పోర్టు జారీ చేయాల్సిన అవసరం లేదని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ స్పష్టం చేశారు. భారత్‌తో ఉన్న ఒప్పందం ప్రకారం ఆమెను తమకు అప్పగించాలని కోరారు. మరోవైపు న్యాయశాఖ మంత్రి ఎం.డి. అసదుజ్జమాన్ కూడా ఇదే వైఖరిని వెల్లడించారు. ఈ ప్రక్రియ చట్టబద్ధంగా సాగుతుందని తెలిపారు. 2024లో నిరసనల అణచివేతకు సంబంధించిన మానవత్వానికి వ్యతిరేక నేరాల కేసులో బంగ్లాదేశ్ ప్రత్యేక న్యాయస్థానం 2025 నవంబరులో హసీనాను దోషిగా నిర్ధారించి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ఆమె తిరస్కరిస్తున్నారు. డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వెళ్లి కోర్టు ఎదుట లొంగిపోవాలన్నది ఆమె ప్రణాళిక. ఈ పరిణామం భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపైనా ప్రభావం చూపే అవకాశముంది.

హైదరాబాద్‌పై కాలుష్య పంజా..
ఢిల్లీతో పోటీపడుతున్న భాగ్యనగరం!



హైదరాబాద్: ఒకప్పుడు ప్రశాంత వాతావరణానికి చిరునామాగా ఉన్న హైదరాబాద్ నగరం ఇప్పుడు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దేశ రాజధాని ఢిల్లీని తలపించేలా గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నగరం మొత్తం మీద ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 410గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ స్థాయి కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. గాలిలోని అతి సూక్ష్మ ధూళి కణాలైన పీఎం 2.5 స్థాయులు సురక్షిత పరిమితి అయిన 60 మైక్రోగ్రాములకు బదులుగా 278 మైక్రోగ్రాములుగా నమోదయ్యాయి. అదేవిధంగా పీఎం 10 పరిమితి 100 మైక్రోగ్రాములు కాగా, ప్రస్తుతం 326 మైక్రోగ్రాములుగా ఉంది. ఇది సాధారణం కంటే దాదాపు మూడు నుంచి నాలుగు రెట్లు అధికం. ఈ స్థాయిలో కాలుష్యం కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం పడుతుందని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత ఉన్నప్పటికీ, ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. డిఫెన్స్ కాలనీలో ఏక్యూఐ ఏకంగా 685గా రికార్డయింది. శేరిలింగంపల్లిలో 666, మణికొండలో 602, యాంబియన్స్ ఫోర్ట్‌లో 596, ఎన్‌బీటీ నగర్‌లో 582గా కాలుష్య సూచీ నమోదైంది. ఈ ప్రాంతాలు కాలుష్య హాట్‌స్పాట్‌లుగా మారుతుండటం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో గాలి నాణ్యత ఇంతలా క్షీణించడానికి ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీ, అదుపులేని నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్మూధూళి, పారిశ్రామిక ఉద్గారాలేనని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో నిరంతరాయంగా సాగే నిర్మాణాలు, వాహనాల రాకపోకలు కాలుష్య తీవ్రతను మరింత పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని పౌరులు, పర్యావరణవేత్తలు కోరుతున్నారు. రోడ్లను నీటితో శుభ్రపరచడం, నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము లేవకుండా చర్యలు తీసుకోవడం, వాహన కాలుష్య తనిఖీలను కఠినతరం చేయడం వంటివి వెంటనే ప్రారంభించాలని సూచిస్తున్నారు. లేకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ లాగా గ్యాస్ ఛాంబర్‌గా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమ్రి రెండెక్షి

కేసముద్రంలో ఘనంగా ఇంటింటా దీపావళి - ఇందిరమ్మ లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ



లోకల్ గైడ్ కేసముద్రం నవంబర్ 09 : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం (విలేజ్) లో "మా ఇందిరమ్మ ఇంట్లో ఇంటింటా దీపావళి" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు. గూడు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారులు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అండగా నిలిచి, పేదల కలను నెరవేర్చే పార్టీగా పేదల గుండెల్లో స్థిరంగా ఉండిపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజ్మీర రమేష్, సుసకన్ల సుభాష్ రెడ్డి, కీర్తి శ్రీలత, చిట్ల సులోచన మరియు హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ కృష్ణమూర్తి, బిల్ కలెక్టర్ రోమన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు మెంబర్ గుండు లక్ష్మీనారాయణ, పెండ్యాల లక్ష్మణ్, బొల్లా అశోక్, ఉల్లి వెంకటేశ్వర్లు, జిలకర బాబు, కొలిపాక శ్రీనివాస్, వల్లందాస్ దేవదానం, కట్కూరి జనార్దన్, ఎస్.కే. యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులైన కట్కూరి పద్మ - జనార్దన్ మరియు నాగబెల్లి సావిత్రి - లక్ష్మీనారాయణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారుల దంపతులు, వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి. మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ ఉమా మురళి నాయక్ ధన్యవాదాలు తెలిపారు .

36వ వార్డులో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



లోకల్ గైడ్, నవంబర్ 9, మహబూబాబాద్: మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా 36వ వార్డులో రూ. 5 లక్షల నిధులతో నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్, చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.ఎన్నికలు పూర్తయిన అనంతరం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మురళి నాయక్ గారు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని, మహబూబాబాద్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలను కలుపుకుంటూ పట్టణ అభివృద్ధిలో ఎంతో చొరవ చూపుతూ, అభివృద్ధి కార్యక్రమాలపై నిత్యం శ్రమిస్తున్నారని, పట్టణం అభివృద్ధి చెందుతుంటే చాలా ఆనందం కలుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రాజకీయాలను పక్కనపెట్టి ఆయా వార్డులను అభివృద్ధి చేసే దిశగా సాగాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతామని చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు స్థానిక కౌన్సిలర్ ముత్యం వెంకన్న, మున్సిపల్ డీఈ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బోడ రవి నాయక్, నీరుటి లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖలీల్, పద్మం ప్రవీణ్, సాల్వాయి దిలీప్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు నాయకులు తదితరులు, ముఖ్యులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

మహిళా భవనానికి నాణ్యత.. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత.

బస్వాపూర్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం..

భూగర్భ జలాల పెంపునకు జలసిరి బాట.

సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్.




లోకల్ గైడ్/బంట్వారం: గ్రామ అభివృద్ధి అంటే కేవలం నిర్మాణ పనులకే పరిమితం కాకుండా.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని శాశ్వత ప్రయోజనాలు కల్పించడమే లక్ష్యంగా బస్వాపూర్ గ్రామపంచాయతీ ముందుకు సాగుతోంది. ఒకవైపు మహిళా సంఘాలకు అవసరమైన భవన నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో చేపడుతూనే.. మరోవైపు భూగర్భ జలాల పెంపునకు జలసిరి పనులకు శ్రీకారం చుట్టింది. బంట్వారం మండలం బస్వాపూర్ గ్రామంలో కొనసాగుతున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనుల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగిస్తున్నట్లు సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ తెలిపారు. ప్రజాధనంతో చేపట్టే పనులు పటిష్ఠంగా ఉండటమే తమ ప్రాధాన్యమని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టం చేశారు. మహిళా సంఘాల సభ్యులకు సమావేశాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

ఇంటింటా ఇంకుడు గుంతలే లక్ష్యం.!

గ్రామంలో జలసిరి పనుల్లో భాగంగా ఇంకుడు గుంతల తవ్వకాలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి, భవిష్యత్తులో నీటి ఎద్దడి తగ్గుతుందని వివరించారు. నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మహిళా సాధికారతకు భవన నిర్మాణం.. భవిష్యత్తు నీటి అవసరాలకు ఇంకుడు గుంతలు.. ఇలా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సహజ వనరుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభాకర్, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ మంగలి శివరాజ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఘనంగా దీపావళి వేడుకలు



ఖమ్మం : లోకల్ గైడ్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వ్యాపార సోదరులందరికీ నాయకులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు . ప్రతి వ్యాపారవేత్త కుటుంబంలో సుఖసంతోషాలు , ఆయురారోగ్యాలు , ఐశ్వర్యం వెల్లివిరియాలని , వ్యాపారాలు మరింత అభివృద్ధి చెంది ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు . ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని , అందరి జీవితాల్లో సంతోషం , శాంతి , సౌభాగ్యాలు నిండాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెల్ల ప్రవీణ్ , ఉపాధ్యక్షులు బత్తిని నరసింహారావు , ప్రధాన కార్యదర్శి జి.వై. నరేష్ తదితరులు పాల్గొన్నారు

అర్జిల పరిష్కారం సత్వరమే చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్- 09: లోకల్ గైడ్: ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ , అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఎల్నినో నేపథ్యంలో పంట రుణాల వడ్డీ మాఫీ చేసి రెన్యువల్ చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పత్తికి, మిర్చికి 50 వేల రూపాయలు వరి పంటకు 30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకం అమలు చేయాలని, కూరగాయల, పండ్ల తోటలను కోతుల బెడద నుంచి రక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం మోటమర్రి గ్రామ సర్పంచ్ ఎం. సురేష్ గ్రామ పరిధిలోని ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణా కొరకు అధికారికంగా అనువ ఎతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మైన్స్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెనుబల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరుతూ గ్రామ పెద్దలు దరఖాస్తు సమర్పించగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ ప్రాధాన్యత క్రమంలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. జిఓ 59 దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సంబంధిత జిల్లా అధికారులను అడిగి, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి నవంబర్ 20వ తేదీలోగా పూర్తి చేయాలనీ, భూమి విస్తీర్ణం, హద్దులు, భూమి స్వభావాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలనీ సూచించారు.

ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మిరియాల ప్రీతమ్

పలువురు కార్పొరేటర్లను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు



సైబరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దీపావళి పండుగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మిరియాల ప్రీతమ్ పలువురు ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో భాగంగా పీఐసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పలువురు కార్పొరేటర్లను కూడా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో పాటు ప్రజాప్రతినిధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందించాలని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలతో మమేకమవుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజా సేవా కార్యక్రమాల్లోలాలలో చురుకుగా పాల్గొంటానని తెలిపారు.మిరియాల ఉత్తం

సేవే పరమ ధర్మం... అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్




లోకల్ గైడ్ నవంబర్ 09. మహబూబాబాద్.: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చిన్నజీయర్ స్వామి మహా తరంగిణి ఓం నారాయణ మానుకోట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ దంపతులు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వం, సేవాభావం, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని, ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అన్నదానం మహాదానం అనే స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని చాటుతున్న ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ చిదిరాల జ్ఞానేశ్వర్,ూవీజ మార్కెట్ వైస్ చైర్మన్ మదన్ లోయ ,ఓం నారాయణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,చీూఖ× జిల్లా అధ్యక్షులు బెల్లం చంటి, జిలుగుల భాస్కర్ యాదవ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి

-హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో

-నడిపించాలని ఆకాంక్ష..బద్దం కొండల్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బద్దం కొండల్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాల తో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని బద్దం కొండల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని, ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేరుస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బద్దం కొండల్ రెడ్డి పేర్కొన్నారు.

ఖోలో ఇండియాలో తెలంగాణకు ఖో ఖో క్రీడలో స్వర్ణమే లక్ష్యం : మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట నవంబర్ 9:దేశవ్యాప్తంగా ప్రతిభా వంతులైన క్రీడాకారులను వెలికితీసి, జాతీయ స్థాయి లో వారికి మెరుగైన అవకా శాలు కల్పించడమే లక్ష్యం గా నిర్వహిస్తున్న ఖోలో ఇండియా క్రీడలకు తెలంగా ణ క్రీడాకారులను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొ న్నారు.మక్తల్ గ్రౌండ్‌లో ఖేలో ఇండియా ఎంపికల్లో భాగంగా ఖో ఖో క్రీడాకారు లకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సోమవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కల్పించిన వసతులు, శిక్షణ ఏర్పా ట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారుల తో, జిల్లా క్రీడా శాఖ అధికా రి వెంకటేష్ తో మాట్లాడి వారి సాధన, శిక్షణ వివరా లను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మక్తల్‌లో ఖో ఖో క్రీడకు సంబంధించి మొత్తం మూడు ఎంపిక శిబిరాలు నిర్వహించాల్సి ఉండగా, మొదటి శిబిరం ఈ నెల 1వ తేదీన ప్రారంభమైందని తెలిపారు. ఈ మూడు శిబి రాల ద్వారా రాష్ట్రవ్యాప్తం గా ప్రతిభ కనబరిచిన మొత్తం 15 మంది క్రీడాకా రులను ఎంపిక చేయనున్న ట్లు వెల్లడించారు.డిసెంబర్ 11 నుంచి ప్రారంభం కాను న్న ఖేలో ఇండియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబ రచాలని మంత్రి ఆకాంక్షిం చారు. ముఖ్యంగా ఖో ఖో విభాగంలో తెలంగాణ జట్టు స్వర్ణ పతకం సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను జాతీ య స్థాయిలో చాటాలని పిలుపునిచ్చారు.క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ, మెరుగైన వసతులు కల్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో నూ రాణించే సత్తా తెలం గాణ యువతకు ఉంద న్నారు. క్రీడలను ప్రోత్సహిం చడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడం ప్రభుత్వ లక్ష్యమని, క్రీడా కారులు పట్టుదల, క్రమ శిక్షణతో సాధన చేసి విజ యాలు సాధించాలని మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..


రైతు మేళాకు మక్తల్ నుంచి భారీగా తరలిన రైతులు

జెండా ఊపి ప్రారం భించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట నవంబర్ 9: రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని చాటిచెప్పే లా కొడంగల్‌లో సోమవా రం సాయంత్రం నిర్వహిస్తు న్న మెగా రైతు మేళాకు మక్తల్ నియోజకవర్గం నుంచి రైతులు భారీ సంఖ్య లో తరలివెళ్లారు. రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ నిర్వహిస్తు న్న ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదే రిన రైతుల బస్సులను లింగంపల్లి గ్రామం నుంచి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మంత్రి రైతులకు శుభాకాంక్షలు తెలియజే స్తూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవడం, వారి కష్టాలను తగ్గించడం, వ్యవ సాయాన్ని లాభసాటిగా మార్చడం ప్రభుత్వ లక్ష్య మని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించ డంతో పాటు సాగుకు అవసరమైన వసతులు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేం దుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రైతు బాగుం టేనే రాష్ట్రం బాగుంటుం దని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్న తి కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మెగా రైతు మేళా ద్వారా రైతులకు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక సాగు విధానాలు, ప్రభుత్వ సంక్షే మ కార్యక్రమాలపై అవగా హన కలుగుతుందని తెలి పారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలకు మద్దతుగా మక్తల్ నియోజకవర్గం నుంచి రైతులు పెద్దఎత్తున తరలిరావడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

మైనారిటీ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ దరఖాస్తుల ఆహ్వానం



నారాయణపేట,నవంబర్9: తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ ,కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామ క పోటీ పరీక్షలకు సిద్ధమ వుతున్న పేద, అర్హులైన మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ, స్టడీ మెటీ రియల్ అందించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం ఎ రషీద్ తెలిపారు.టి జి పి ఎస్సీ గ్రూప్స్-×, ××, ×××, ×ఎ మరియు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పరీక్షలకు సిద్ధమవుతున్న ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ మైనారిటీ వర్గాల అభ్యర్థులు ఈ అవ కాశాన్ని వినియోగించు కోవచ్చుననీ తెలిపారు. అభ్యర్థులు మైనారిటీ ధృవీ కరణ పత్రం, విద్యార్హత ధృవీకరణ పత్రం, పోటీ పరీక్ష దరఖాస్తు / రిజి స్ట్రేషన్ ప్రతిని పాఠశాల ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో జతచేసి 12-11-2026 లోగా జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం, నారాయణ పేట లో దరఖాస్తు సమర్పిం చాలని తెలిపారు.అర్హులైన మైనారిటీ నిరుద్యోగ యువ త ఈ ఉచిత సదుపాయా న్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండ్డి

మంత్రి పొన్నం ప్రభాకర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

9 బీసీ కుల సంఘాల సమాఖ్య నాయకులు



కరీంనగర్ నవంబర్ 9 లోకల్ గైడ్ ప్రతినిధి : దీపావళి పండుగ సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ మంకమ్మ తోటలో వారి స్వగృహంలో 9 బిసి కుల సంఘాల సమాఖ్య చైర్మన్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య, 9 బిసి కుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, నాయి బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహ ట్రస్ట్ చైర్మన్, 9 బీసీ కుల సంఘాల సమాఖ్య కోశాధికారి సింగిరాల వెంకటస్వామి, కార్యదర్శి గడప కోటేష్ కుమార్ పూసల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి శ్రీనివాస్, ఓదెల వెంకటేశం పెద్దపల్లి సత్యనారాయణ, సందిరి నరహరి తదితర సంఘాల నాయకులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను కలిసి శాలువాతో సత్కరించి దీపాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించి కరీంనగర్ 9 బిసి కుల సంఘాల భవనాలకు కూడా త్వరలో నిధులు విడుదల చేస్తానని సంతోషకరమైన వార్త చెప్పినారు. వారికి 9 బీసీ కుల సంఘాల తరపున దీపావళి శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆరుషి, ఆభన నూతన వస్త్రాలంకరణ వేడుకకు ఆత్మీయ ఆహ్వానం

నవంబర్ 14న సమృద్ధి కన్వెన్షన్స్ అండ్ లాన్స్‌లో వేడుకలు.. చిన్నారులను

ఆశీర్వదించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): స్వర్గీయ పుట్ట రాములమ్మ, పుట్ట రమేష్ గౌడ్‌ల దివ్య ఆశీస్సులతో వారి మనుమరాళ్లు ఆరుషి పుట్ట, ఆభన పుట్ట నూతన వస్త్రాలంకరణ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పుట్ట ఉమా మహేశ్వరి, వినయకుమార్ గౌడ్ దంపతుల కుమార్తెలైన ఆరుషి, ఆభన చిన్నారుల శుభకార్యాన్ని పురస్కరించుకుని బంధుమిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యులు ఆహ్వానం పలుకుతున్నారు. కార్తీక శుక్ల పంచమి సందర్భంగా 2026 నవంబర్ 14వ తేదీ శనివారం సాయంత్రం 7.00 గంటలకు ఈ నూతన వస్త్రాలంకరణ వేడుక నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని గండిపేట మండలం, జన్వాడ గ్రామం, ఇంద్రారెడ్డి నగర్‌లో ఉన్న సమృద్ధి కన్వెన్షన్స్ అండ్ లాన్స్‌లో వేడుకకు వేదికను ఏర్పాటు చేశారు. ఈ శుభకార్యానికి అమ్మమ్మ, తాతయ్య చింతకింది హేమలత, గోవర్ధన్ గౌడ్ కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, సన్నిహితులు హాజరుకానున్నారు. చిన్నారుల జీవితాలలో ఈ వేడుక ఒక మధుర జ్ఞాపకంగా నిలిచేలా కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ విధిగా వేడుకకు విచ్చేసి ఆరుషి, ఆభన చిన్నారులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని, కుటుంబ సభ్యుల ఆతిథ్యాన్ని స్వీకరించి వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ప్రేమతో ఆహ్వానించువారు: పుట్ట సావిత్రి రమేష్ గౌడ్.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులు.





వైరా, నవంబర్,9: లోకల్ గైడ్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరికీ బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని, వారికి సేవా భావంతో పండ్లు, ఆహార పదార్థాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి చైర్మన్ బోళ్ళ గంగారావు ,వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ,డిస్ట్రక్ట్ డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ,కాంగ్రెస్ టౌన్ ,మండల అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు , శీలం చంద్రశేఖర్ రెడ్డి , పొడిలా హరినాథ్ ,ఉంద్రు శ్యాంబాబు ,కొల్లి రమేష్ ,వాసిరెడ్డి రమేష్ ,కర్నాటి హనుమంతురావు ,పువ్వాళ్ళ రాము ,తోటకూర శ్రీకాంత్, అన్వార్ ,భీక్యా ,బత్తుల ఏడుకొండలు , తేళ్ళూరి వీరయ్య ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపావళి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు శుభాకాంక్షలు..తెలిపిన సీనియర్ నాయకులు

మహేష్ గౌడ్, వేము నరేందర్ రెడ్డి, వైఎస్ షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్ నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పార్టీ ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల చిన్న రాఘవరావు, సుబ్బారావు, అందె శ్రీరామమూర్తి (డీసీసీ ప్రెసిడెంట్), దాసరి రావు, బద్దం కొండల్ రెడ్డి తదితరులు పాల్గొని నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

హైదరాబాద్ గాలి.. గుబులు పుట్టిస్తోంది!

సంపాదకీయం । వనం రామకృష్ణ



హైదరాబాద్ గాలి.. గుబులు పుట్టిస్తోంది! - వనం రామకృష్ణ

హైదరాబాద్.. దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరాల్లో ఒకటి. ఐటీ రంగం, రియల్ ఎస్టేట్, రవాణా, వాణిజ్యం, మౌలిక వసతులు.. అన్ని రంగాల్లో నగరం శరవేగంగా విస్తరిస్తోంది. కొత్త రహదారులు, ఫ్లైఓవర్లు, మెట్రో మార్గాలు, భారీ నిర్మాణాలు నగర రూపురేఖలను మార్చేస్తున్నాయి. కానీ ఈ అభివృద్ధి మధ్య ఒక కీలకమైన ప్రశ్నను మాత్రం విస్మరించలేం. హైదరాబాద్ ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చే పరిస్థితి ఉందా? దీపావళి అనంతరం నగరంలోని కొన్ని ప్రాంతాల్లో వాయు నాణ్యత గణనీయంగా పడిపోయినట్లు నమోదైన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పండుగ సందర్భంగా బాణసంచా వినియోగం పెరగడం వల్ల కాలుష్యం ఒక్కసారిగా అధికమవడం సాధారణమే. అయితే పండుగ ముగిసిన తర్వాత కూడా గాలిలో కాలుష్య కారకాలు ఎక్కువగా ఉంటే దాన్ని కేవలం పండుగ ప్రభావంగా కొట్టిపారేయడం సరికాదు. నగరంలో నిత్యం కొనసాగుతున్న వాహన కాలుష్యం, నిర్మాణ కార్యకలాపాలు, రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, చెత్త దహనం వంటి సమస్యలపై సమగ్రంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

పండుగ పొగతోనే సమస్యా

దీపావళి వచ్చిందంటే బాణసంచా కాలుష్యంపై చర్చ మొదలవుతుంది. పండుగ ముగిసిన తర్వాత ఆ చర్చ కూడా ముగుస్తుంది. కానీ హైదరాబాద్ వాయు కాలుష్య సమస్య అంతకంటే లోతైనది. నగరంలో ప్రతిరోజూ లక్షలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనాలు గంటల తరబడి నెమ్మదిగా కదులుతుంటాయి. ఫలితంగా ఇంధన దహనం పెరిగి గాలిలోకి వివిధ కాలుష్యకారకాలు విడుదలవుతాయి. దీనికి తోడు నిర్మాణ పనులు మరో ప్రధాన కారణం. భవనాలు, రహదారులు, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక వసతుల నిర్మాణం అవసరమే. కానీ నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు సక్రమంగా అమలవుతున్నాయా అన్నదే ప్రశ్న. నిర్మాణ సామగ్రిని కప్పకుండా తరలించడం, రోడ్లపై మట్టి పేరుకుపోవడం, వాహనాలు వెళ్లినప్పుడు దుమ్ము పైకి లేవడం వంటి దృశ్యాలు నగరంలో తరచూ కనిపిస్తుంటాయి.

అభివృద్ధి పేరుతో దుమ్ము.. రవాణా పేరుతో పొగ.. ప్రజలకు మిగిలేది ఏమిటి?

రహదారి దుమ్ముపై ఎందుకు నిర్లక్ష్యం?

వాయు కాలుష్యం గురించి మాట్లాడినప్పుడు బాణసంచా, వాహనాల పొగపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నాం. కానీ రహదారి దుమ్ము కూడా నగర వాతావరణంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వాహనాల రాకపోకలతో గాల్లోకి ఎగసిపడుతుంది. ముఖ్యంగా నిర్మాణ ప్రాంతాలు, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుంది. రోడ్లను శుభ్రపరిచే ప్రక్రియలో కూడా శాస్త్రీయ పద్ధతులు పాటించాల్సిన అవసరం ఉంది. కేవలం పొడి ఊడ్చడం వల్ల దుమ్ము ఒకచోట నుంచి మరోచోటికి మారుతుంది తప్ప సమస్య పరిష్కారం కాదు. యాంత్రిక శుభ్రపరిచే పద్ధతులు, అవసరమైన చోట నీటి వినియోగం, నిర్మాణ ప్రదేశాల్లో దుమ్ము నియంత్రణ వంటి చర్యలు నిరంతరం కొనసాగాలి.

చెత్త దహనం.. మరో ప్రమాదం

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో చెత్తను బహిరంగంగా కాల్చడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్లాస్టిక్, రబ్బరు, ఇతర వ్యర్థాలను కాల్చడం వల్ల వెలువడే పొగ నేరుగా పరిసర గాలిని కలుషితం చేస్తుంది. ఇది కేవలం పర్యావరణ సమస్య కాదు.. ప్రజారోగ్య సమస్య కూడా. చెత్తను బహిరంగంగా కాల్చకుండా నిరోధించేందుకు నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలు ఎంతవరకు జరుగుతోందన్నది పరిశీలించాలి. స్థానిక సంస్థలు కేవలం ఫిర్యాదు వచ్చినప్పుడు స్పందించడం కాకుండా, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. పిల్లలు, వృద్ధులే ఎక్కువగా ప్రభావితంకాలుష్యంతో నిండిన గాలి ప్రభావం అందరిపైనా ఒకేలా ఉండదు. చిన్నారులు, వృద్ధులు, ఇప్పటికే శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నవారు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కులు, నివాస ప్రాంతాల చుట్టూ గాలి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం అవసరం.

ప్రజలకు కూడా గాలి నాణ్యతపై స్పష్టమైన సమాచారం అందాలి. నగరంలోని ఏ ప్రాంతంలో గాలి నాణ్యత ఎలా ఉంది? ఏ సమయంలో బయటికి వెళ్లడం మంచిది? కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి ప్రాథమిక సమాచారం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండాలి.

గణాంకాలు ప్రకటిస్తే సరిపోతుందా?

గాలి నాణ్యత సూచీ పెరిగిందని ప్రకటించడం సమస్య పరిష్కారం కాదు. కాలుష్యం పెరిగింది.. కారణం ఏమిటి? దాన్ని తగ్గించేందుకు ఏ చర్య తీసుకున్నారు? ఫలితం ఏమిటి? అనే మూడు ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలి. కాలుష్య పర్యవేక్షణ కేంద్రాల నుంచి సమాచారం సేకరించడం ఎంత ముఖ్యమో, ఆ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని చర్యలు తీసుకోవడం అంతకంటే ముఖ్యం. కాలుష్యం ఒక నిర్దిష్ట స్థాయిని దాటినప్పుడు నిర్మాణ కార్యకలాపాలపై తాత్కాలిక నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణలో మార్పులు, రోడ్ల శుభ్రత పెంపు, చెత్త దహనంపై కఠిన చర్యలు వంటి అత్యవసర చర్యలకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.

బాధ్యత ఒక్క ప్రభుత్వానిదే కాదు

వాయు కాలుష్యాన్ని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. పౌరులూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి. అవసరం లేని వాహన వినియోగాన్ని తగ్గించడం, చెత్తను కాల్చకుండా చూడడం, నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై పడేయకుండా జాగ్రత్తపడటం, ప్రజా రవాణాను ఎక్కువగా వినియోగించడం వంటి చర్యలు కూడా ప్రభావం చూపుతాయి. అయితే ప్రజలపై బాధ్యతను నెట్టేసి ప్రభుత్వాలు తప్పించుకోలేవు. ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా, సురక్షితమైన రహదారులు, సమర్థవంతమైన వ్యర్థ నిర్వహణ, పచ్చదనం, కఠినమైన కాలుష్య నియంత్రణ వ్యవస్థను అందించాల్సిన బాధ్యత పాలకులదే.

హైదరాబాద్ భవిష్యత్తు.. ఊపిరి ఉన్నప్పుడే!

ఒక నగరం ఎంత అభివృద్ధి చెందిందన్నది అక్కడి ఆకాశహర్మ్యాల సంఖ్యతో మాత్రమే నిర్ణయించలేం. అక్కడి ప్రజలు ఎంత సురక్షితంగా జీవిస్తున్నారు? ఎంత స్వచ్ఛమైన గాలి పీలుస్తున్నారు? పిల్లలు ఎంత ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరుగుతున్నారు? అన్నదే అసలైన కొలమానం. హైదరాబాద్‌కు మరిన్ని రహదారులు కావాలి. మెట్రో విస్తరణ కావాలి. పరిశ్రమలు రావాలి. పెట్టుబడులు పెరగాలి. నగరం ప్రపంచ స్థాయి మౌలిక వసతులను అందుకోవాలి. కానీ అదే సమయంలో ప్రజల ఊపిరికి కూడా స్థానం ఉండాలి. దీపావళి తర్వాత పెరిగిన కాలుష్యం ఒక తాత్కాలిక పరిణామంగా ముగిసిపోవచ్చు. కానీ దాని ద్వారా వెలువడిన హెచ్చరికను మాత్రం విస్మరించకూడదు. ప్రతి ఏడాది పండుగల తర్వాత కాలుష్యంపై చర్చించి, కొద్ది రోజుల్లో మర్చిపోవడం వల్ల ప్రయోజనం లేదు. నగరంలోని కాలుష్య మూలాలను శాశ్వతంగా నియంత్రించే కార్యాచరణ అవసరం. హైదరాబాద్ అభివృద్ధి పరుగులు ఆపాల్సిన అవసరం లేదు.. కానీ ఆ పరుగుల్లో ప్రజల ఊపిరి ఆగిపోకుండా చూడాలి. స్వచ్ఛమైన గాలి ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే వరం కాదు.. వారి హక్కు. ఆ హక్కును కాపాడటమే నిజమైన నగర పాలనకు కొలమానం.

వనం రామకృష్ణ,
9440724576
మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలు విక్రయిస్తూ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం.. మరో నిందితుడి కోసం పోలీసుల గాలింపు



సైబరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): నకిలీ ఐఫోన్లు, ఆపిల్ వాచీలు, ఇయర్‌బడ్స్‌ను ఒరిజినల్ వస్తువులుగా నమ్మించి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్న అల్తమాష్ (26) అనే నిందితుడిని రాయదుర్గం పోలీసులు 2026 నవంబర్ 07 న అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై క్రైమ్ నెంబర్ 1267/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అల్తమాష్, తండ్రి షాదీ లాహి, సైద్‌నగర్, మలక్‌పేట్, హైదరాబాద్‌లో నివాసం ఉంటూ నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతని స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జిల్లా మురాద్‌నగర్. నిందితుడి వద్ద నుంచి రెండు ఐఫోన్లు (ఒకటి నకిలీ), నాలుగు నకిలీ ఆపిల్ వాచీలు/స్మార్ట్ వాచీలు, ఏడు నకిలీ ఇయర్‌బడ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఘజియాబాద్‌కు చెందిన మరో నిందితుడు ఆవేష్ ఖాన్ కూడా పాల్గొన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం అతను పరారీలో ఉండగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. అరెస్టు చేసిన అల్తమాష్‌ను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఏసిపి మాదాపూర్ డివిజన్ మార్గదర్శకత్వంలో, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ పర్యవేక్షణలో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కె.రామిరెడ్డి, క్రైమ్ సిబ్బంది సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకున్నారు. పోలీసు సిబ్బంది కృషిని ఏసీపి అభినందించారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు మిద్దెల రాములు అస్తమయం

వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో అక్షర జ్యోతి వెలిగించిన గురువుకు కన్నీటి నివాళి



లోకల్ గైడ్ దినపత్రిక సిఇఓ.. చిలకమర్రి రాంరెడ్డిపెద్ద ఎలికిచర్ల, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన విశ్రాంత తెలుగు పండితుడు మిద్దెల రాములు గౌడ్ మృతి పెద్ద ఎలికిచర్ల గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. నవంబర్ 6న ఆయన తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి పట్ల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రాములు సార్ ఇంద్రానగర్‌లోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారు. ముఖ్యంగా తెలుగు భాషపై అపారమైన పట్టు, బోధనా నైపుణ్యంతో విద్యార్థుల్లో భాషపై ఆసక్తిని పెంపొందించారు. క్రమశిక్షణ, నిబద్ధత, నిస్వార్థ సేవలకు ప్రతిరూపంగా నిలిచారు. ఆయన వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం స్వగ్రామమైన పెద్ద ఎలికిచర్లలో వ్యవసాయ పనులు చేసుకుంటూ సాధారణ జీవితం గడిపారు. ఆయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, ఇద్దరు కుమారులు గతంలోనే మృతి చెందారు. ఆయన జీవితం ఎంతో ఆదర్శవంతమైనదని గ్రామస్థులు గుర్తుచేసుకుంటున్నారు. “నా గురువుకు అక్షర నివాళి” నేను కూడా రాములు శిష్యుడినే. ఆయన నేర్పిన పాఠాలు, క్రమశిక్షణ, మార్గదర్శకత్వం నా జీవితంలో చెరగని జ్ఞాపకాలు. గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు, జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. నాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు నేడు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరం. ఆయన నేర్పిన అక్షరాలు, అందించిన జ్ఞానం ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయి. నా గురువుకు హృదయపూర్వక అక్షర నివాళులు అర్పిస్తున్నాను అని లోకల్ గైడ్ దినపత్రిక సీఈవో చిలకమర్తి రాంరెడ్డి పేర్కొన్నారు. చిలకమర్తి రాంరెడ్డి ఎలుకగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ స్టేట్ న్యూస్‌పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్, రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. గురువు భౌతికంగా దూరమైనా ఆయన నేర్పిన అక్షర జ్ఞానం, సంస్కారం వేలాది మంది విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

దీపావళి జరుపుకున్న ఎస్పీ దంపతులు



నారాయణపేట నవంబర్ 9:దీపావళి పండుగ సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సతీమణి ప్రీతి, కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో దీపావళి పండుగ ను ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా దీపాలు వెలిగించి, టపాసులు కాల్చారు, సిబ్బందికి స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ దీపావళి నీ చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరు పుకునే పండుగ ప్రతి ఒక్కరీ ఇంట్లోకి నూతన వెలుగులు తీసుకొచ్చే పండుగ, అంద రూ ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినం అన్నారు.ఈ రోజున ప్రజలంతా సుఖ సంతో షలతో ఉండాలని ఆకాంక్షించారు.

హకీంపేట్.. మెగా రైతు మేళాకుతరలిన నర్వ మండల రైతులు



నారాయణపేట నవంబర్ 9: మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో -- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో రైతులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా హకీంపేట్‌కు బయలుదేరారు.ఆధునిక వ్యవసాయ విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధిక దిగుబడుల సాధన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు.. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు, యువతకు ఉపాధి అవకాశాలను పరిచయం చేయడమే ఈ ఎక్స్‌పో ముఖ్య ఉద్దేశం అని చెన్నయ్య సాగర్ అన్నారు. రైతుల సంక్షేమం, వ్యవ సాయ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నర్వ మండల శ్రేణులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని తెలిపారు.

కొందుర్గు బస్టాండ్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు డివైడర్ తో రోడ్డు నిర్మించాలి!

ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ రహదారిని భవిష్యత్ తరాలకు అనుగుణంగా మార్చాలి..

కాంగ్రెస్ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకుడు మీరాపురం వెంకటయ్య డిమాండ్



లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్ : కొందుర్గ్ మండల కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించేలా రహదారుల అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు మీరాపురం వెంకటయ్య కోరారు. కొందుర్గ్. మండల కేంద్రంలో పరిగి రోడ్డు బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు రెండు లైన్ల డివైడర్ తో కూడిన సీసీ రోడ్ నిర్మించాలని ఆయన కోరారు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటోందని, ప్రస్తుత రహదారి సౌకర్యాలు ప్రజల అవసరాలకు తగినట్లుగా లేవని పేర్కొన్నారు ఈ మార్గంలో వెలుగు కార్యాలయం, మండల విద్యాధికారి కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే అంబులెన్స్, ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్నవారు,గర్భిణులు, బాలింతలు ఆసుపత్రికి వెళ్లే సమయంలో రహదారిపై రద్దీ కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లు వేగంగా ఆసుపత్రికి చేరుకోవాలంటే రహదారి విస్తరణ ఎంతో అవసరమని అన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర వైద్య సేవల ఏర్పాటు చేయాలి

కనీస ఆరోగ్య సేవ సౌకర్యాలు లేఖ వరుస మరణాలు సంభవిస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో

దర్గా వెంకటయ్య తెలంగాణ రాజ్యాధికార పార్టీ కొందుర్గ్ మండల అధ్యక్షులు



లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్ : కొందుర్గ్ ప్రభుత్వ ఆసుపత్రినీ ఆధునీకరించి అత్యవర వైద్యసేవలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కొందుర్గ్ మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు దర్గా వెంకటేష్ ఆధ్వర్యంలో నీ బృందం కొందుర్గ్ ప్రజావాణిలో నీ ఉన్నతాధికారులైన తహసిల్దార్, మీర్ అజమ్ అలీ, యం పి డి ఓ శ్రీరామ్ సర్ లను వినతి పత్రం సర్పించారు, ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ,ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి వెంటనే తీసుకురావాలని కొందుర్గ్ చౌదరిగూడ మండలాలకు సంబంధించిన ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా రెండు మండలాల జనాభా 70,000 వరకు ఉన్నది. దానికి తోడుగా కంపెనీలు ఉండడం వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం కారణంగా ప్రజలు అనేక రోగాల బారిన పడి బాధ పడుతున్నారు. ఇటీవల చెరుకుపల్లి గ్రామానికి చెందిన మహిళతో పాటు బిడ్డ కాన్పు సమయ్గలు అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడం మూలంగా మరణించడం జరిగింది. ఇకముందు ఇలాంటి మరణాలు జరుగకుండా ఉండడంకోసం కొందుర్గ్ ఆసుపత్రిలో అత్యవసర సేవలను వెంటనే అందుబాటులోకి తేవాలని ఆయన ప్రజా వానిలో అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు దర్గ వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు మిద్దె ఎల్లరాజు, ఉత్తరస్పల్లి గ్రామ అధ్యక్షులు జిల్లెల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు

మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమం. .

. పేదల బ్రతుకులో ఇందిరమ్మ ఇళ్లు నిజమైన దీపావళిని తెచ్చాయి..

బైరంపల్లి గ్రామంలో మాఇంట్లో దీపావళి.కార్యక్రమంలో.,ప్రజాప్రతినిధులు నాయకులు...



లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్. : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపేదల. బ్రతుకులో వెలుగునింపుతూ వారి సొంతింటి ఎన్నో ఏళ్ల కలను నిజం చేసింది ఆ మధుర ఉజ్వల శ్మనాల జ్ఞాపకాలను మరోసారి గుర్తుకు చేస్తూ,వారి సొంతింటి లో ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు ఆదివారం దీపావళిని పండగను ఘనంగా జరుపుకున్నారూ.అలాగే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం బైరంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ కార్యక్రమం చక్కగా నిర్వహించారు గ్రామంలోని గృహ యజమానులైనబోడ మల్లేష్ మమత,,చిల్కమర్రి కిష్టమ్మా రామయ్య ల నూతన ఇందిరమ్మ.ఇళ్లలో,,మాఇంట్లో ఇందిరమ్మ దీపావళి కార్యక్రమం నిర్వహించారు గృహ యజ మానులకు ప్రత్యేక బహుమతులు అందజేసి సీట్లు పంచుకుంటూ, ఒకరికి ఒకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈకార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులైన గ్రామ సర్పంచ్. పెద్దింటి జంగమ్మ,- శ్రీకాంత్ ఉపసర్పంచ్ కుంట్లోళ్ళ నరేష్ వార్డ్ సభ్యులు , బీర్ల రాణి,కృష్ణ,కంటె మల్లేష్,మహమ్మద్ జాంగీర్,బావి భీమమ్మ,నర్సింలు, కాంగ్రెస్ నాయకులు బోడ మల్లేష్ నాగులపల్లి కుమార్,పెద్దింటి యాదగిరి, గడ్డ మీది కుమార్, పారిశుధ్య కార్మికులు,శ్రీనివాస్, చెంద్రయ్య..పాల్గొన్నారు..

ప్రజావాణిలో 26 ఫిర్యాదులు స్వీకరించిన సీఎంసీ కమిషనర్

ప్రజల సమస్యలను నేరుగా ఆలకించి, సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధిపతులు (హెచ్ఓడి లు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలు, ఫిర్యాదులను స్వయంగా ఆలకించి స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. వాటిలో టౌన్ ప్లానింగ్ శాఖకు సంబంధించి 18, ఇంజినీరింగ్ శాఖకు 4, రెవెన్యూ శాఖకు 2, చెరువుల విభాగానికి 1, ట్రేడ్ లైసెన్స్ విభాగానికి 1 ఫిర్యాదు అందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గుర్తింపు సంఖ్య (గ్రీవెన్స్ ఐడి), ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేశారు. దీనివల్ల ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కార స్థితిని స్వయంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు, వాటి పరిష్కార ప్రక్రియను సులభతరం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సంబంధిత శాఖల అధిపతులతో మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు అన్ని శాఖలు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, సత్వర పరిష్కారం అందించాలని, మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.

రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం ముక్య మంత్రి రేవంత్ రెడ్డి ..

జన హృదయనేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు..

కొందుర్గ్ మండల కేంద్రంలో వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహించిన నేతలు..





లోకల్ గైడ్ న్యూస్ 08 కొందుర్గ్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కొందుర్గు మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు చాలా ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు చాలా ఉల్లాసంగా ఉస్తాహంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదినాని వేడుకగా నిర్వహించారు అనంతరం ,వారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు బస్‌స్టాండ్ పరిసర ప్రాంతాల్లోని వృద్ధులు, ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేస్తూ ముక్య మంత్రి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా కోగూరి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాములు గౌడ్, మాజీ సర్పంచులు కావాలి యాదయ్య, ఫయం, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు కడిగల్ల మహేందర్, సర్పంచులు విక్రమ్ రెడ్డి, అంజయ్య, యాదయ్య, అమర్నాథ్ రెడ్డి, శ్రీకాంత్, పీఏసీఎస్ డైరెక్టర్లు రాములు, మనయ్య, జీబీ కృష్ణ, బోరిగా నరేందర్, వార్డు సభ్యులు నర్సింలు, దుర్గాని శ్రీను, బోరిగా యాదయ్య, మైపాల్ రెడ్డి, మాదారి నర్సింలు, కావాలి లక్ష్మయ్య, అశోక్, గోపాల్, జిల్లెల ప్రవీణ్, అమృతయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, రమేష్, సాయిరెడ్డి, శశి, సత్యం రెడ్డి, దర్శన్, రామకృష్ణ గౌడ్, అజీమ్, పద్మయ్య, మల్లేష్, బోడ, సాల్వారెడ్డి, చిలుకమర్రి, మర్రిరెడ్డి, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

అమరవీరుల రక్తతర్పణం వృథా కానివ్వం.. ఆశయాల సాధనకు పోరాడుతాం -- వై. ప్రకాష్!

మాదారంలో అమరవీరులకు ఘన నివాళులు.. ప్రజా సమస్యల


పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు కొనసాగిస్తాం



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): అమరవీరుల రక్తతర్పణం వృథా కానివ్వమని, వారు కన్న కలలను సాకారం చేసే వరకు వారి ఆశయాల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్ స్పష్టం చేశారు. అమరవీరులు చూపిన పోరాట బాటలో పయనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా ఆదివారం కారేపల్లి మండలం మాదారం గ్రామంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్లు బిక్కు మియా, తుమ్మలపల్లి హనుమంతరావుల స్మారక స్థూపంపై పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ ప్రాంత ప్రజా ఉద్యమాల్లో అసువులు బాసిన మాజీ ఎంపీటీసీ కామ్రేడ్ ధారావత్ కిసనతో పాటు తుమ్మలపల్లి అప్పయ్య, శ్రీను, రామచంద్రయ్య, కాలియా సాంగ్ వెంకన్న, తిరుమలగిరి శ్రీను, ఉప్పలయ్య, పూల్ సింగ్ తదితర అమరవీరులను స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వై. ప్రకాష్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు కూలీ రేట్లు పెంచాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పాలేర్ల వేతనాలు పెంచాలని, వెట్టిచాకిరిని అరికట్టాలని న్యూడెమోక్రసీ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. మైనింగ్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించాలని, గ్రామాల అభివృద్ధితో పాటు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని సాగించిన ఉద్యమాల్లో అమరవీరులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం, పేదలు, కార్మికులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతమయ్యే వరకు అమరవీరుల ఆశయ సాధన కోసం జరుగుతున్న పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, వై. జానకి, బి. వీరు, గడ్డం వెంకన్న, సతీష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ నగరంలో పర్యటించిన మంత్రులు.

4.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.



కరీంనగర్ నవంబర్ 9 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి అభివృద్ధి లో భాగంగా సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రవాణాఉబిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నగరంలో పర్యటించారు. నగర ప్రథమ పౌరులు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి నగరంలోని 23, 25,26,46 డివిజన్లలో మొత్తం రూ. 4.50 కోట్ల నిధులతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలోని 46 వ డివిజన్ రాంనగర్ లో స్థానిక కార్పొరేటర్ మల్లికార్జున్ రాజేంధర్ తో కలిసి యూఐడిఎఫ్ కు చెందిన 1.50 కోట్ల అంచనా తో బాక్స్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. అనంతరం 25, 26వ డివిజన్ల పరిదిలో స్థానిక కార్పొరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, గంట శ్రీనివాస్ తో కలిసి సుభాష్ నగర్ లోని బుట్టి రాజారామ్ కాలనీ, ముదిరాజ్ కాలనీ, సుభాష్ నగర్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో యూఐడిఎఫ్ కు చెందిన రూ. 2 కోట్లతో పైపు లైన్ డ్రైనేజీ లు, సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం 23 వ డివిజన్ సీతారాంపూర్ రెడ్డి హాస్టల్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ తో కలిసి యూఐడిఎఫ్, ఎంజీఎఫ్ కు చెందిన రూ. 1 కోటి నిధులతో మురికి కాలువ పైపు లైన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... పాలకవర్గ సభ్యులు, అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి... నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా, నగర అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో కరీంనగర్ ను అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలపాలని సూచించారు. నగరంలో పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా అర్బన్ డెవలప్మెంట్ కు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్



పెద్దపల్లి , నవంబర్ 9: (లోకల్ గైడ్) భారత విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి బి. భాస్కర్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో కే. విశ్వనాథ్ అధ్యక్షతన అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం నాయకులు ఏలేశ్వరం వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, దండకారణ్య పోరాటాల్లో వేలాది మంది విప్లవకారులు అమరులయ్యారని తెలిపారు. పీడిత ప్రజల విముక్తి కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని అన్నారు. నవంబర్ నెలలోనే చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, జేసీయస్ ప్రసాద్ తదితర విప్లవ యోధులు అమరులయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షుడు ముడి అడుగుల మల్లన్న మాట్లాడుతూ చారు మజుందార్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య, నంబాల కేశవరావు, మల్లేజుల కోటేశ్వరరావు వంటి నాయకులు భారత విప్లవోద్యమంలో కీలక పాత్ర పోషించి అమరులయ్యారని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో దున్నేవానికి భూమి, సమసమాజ స్థాపన లక్ష్యాల కోసం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టడంతోపాటు అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు వ్యవసాయ రంగాన్ని అప్పగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వల్ల దేశ వ్యవసాయ, పాడి, ఆక్వా రంగాలు మరింత సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ ఎల్‌నినో, కరువు, ఆర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో రాష్ట్రంలో రైతాంగం తీవ్రంగా పంట నష్టాలను ఎదుర్కొందని తెలిపారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు భూమికూరు లక్ష్మణ్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో నీటి కొరతతో పంటలు ఎండిపోతుండగా, మరోవైపు బాపట్ల, తెనాలి, గుంటూరు ప్రాంతాల్లో తుఫాన్ల కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి, అరటి తదితర పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంత రైతులు, కౌలు రైతుల రుణాలను రద్దు చేయాలని, దేవాదాయ, ధర్మాదాయ భూముల కౌలును రద్దు చేయాలని, రైతులకు పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని కోరారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజుల ఉపాధి పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ కార్యదర్శి గుమ్మడి కొమరన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దాంక లచ్చన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమన్న, మైపాల్, పుష్పాక దేవన్న, మల్లేశం, సీహెచ్ ఐలయ్య, చంద్రయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి యాదగిరిగుట్ట నవంబర్ 9 (లోకల్ గైడ్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా సోమవారం నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణ చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

సత్యం యోగాశ్రమంలో ఘనంగా దీపావళి వేడుకలు

యోగ సాధనతో అంతరంగంలో జ్ఞానదీపాలు వెలిగించాలి: డాక్టర్ రాపెల్లి సత్యం



కుత్బుల్లాపూర్ నవంబర్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నవాబ్‌పేట మండలంలోని సత్యం ట్రెడిషనల్ అండ్ మెడిసినల్ ట్రీట్‌మెంట్ యోగాశ్రమంలో ఆదివారం దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రాంగణాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలు, సంప్రదాయ దీపాలతో సుందరంగా అలంకరించారు.అనంతరం సాయంత్రం ధ్యాన మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మానవ శరీరంలోని వెన్నుపాము వెంట ఉండే చక్రాల ఆకృతిని పూలతో అందంగా అలంకరించి, వాటి సమీపంలో దీపాలను వెలిగించారు. యోగా, ధ్యాన సాధన ద్వారా మనిషి అంతరంగంలో జ్ఞానజ్యోతిని వెలిగించుకోవచ్చని, ఆ జ్ఞానవెలుగు అజ్ఞానమనే చీకటిని తొలగించి జీవితానికి సరైన మార్గాన్ని చూపుతుందని ఈ సందర్భంగా వివరించారు.ఈ సందర్భంగా యోగాశ్రమ నిర్వాహకులు, క్రియాయోగా గురువు డాక్టర్ రాపెల్లి సత్యం మాట్లాడుతూ.. దీపావళి కేవలం బాహ్యంగా దీపాలు వెలిగించే పండుగ మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ అంతరంగంలో జ్ఞానజ్యోతిని వెలిగించుకునే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవచ్చన్నారు. దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో అజ్ఞానపు చీకట్లను తొలగించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో యోగాశ్రమ సిబ్బంది, యువతులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెడ్డి

ఇందిరా నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కాలనీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్ వినతి



గండిపేట, నవంబర్ 9 లోకల్ గైడ్ : రాజేంద్రనగర్ సర్కిల్ 123వ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించి, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని కాలనీ అధ్యక్షుడు దన్నాడ లక్ష్మణ్ కోరారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో స్థానిక నాయకుడు నల్లగొప్పుల హరీష్ గౌడ్ చొరవతో ఇందిరా నగర్ కాలనీ వాసులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించి స్వీట్లు అందజేశారు.అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, త్రీఫేజ్ విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు నిరుపయోగంగా ఉన్న పాత మంచినీటి ట్యాంకును తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని, తద్వారా కాలనీ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు కాలనీ వాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, పుష్పరాజ్, పరశురాం, సాంబ, రాములు, మల్లేష్, మహదేవ్‌తో పాటు ఇందిరా నగర్ కాలనీ మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కరువు కాటుకు రైతు విలవిల..
రూ.50 వేల సాయం అందించాలి: కే. నరేంద్ర

పంట నష్టాలకు పరిహారం చెల్లించాలి.. రైతులు, వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలి



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): ఎల్‌నినో ప్రభావంతో పాటు అన్నావ్, మురస తుఫాన్ల కారణంగా పంటలు నష్టపోయి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే. నరేంద్ర డిమాండ్ చేశారు. పంటలు పండక పెట్టుబడులు కూడా తిరిగి రాక అప్పులపాలైన ప్రతి రైతుకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.50 వేల చొప్పున అందించాలని, నష్టపోయిన పంటలకు తగిన పరిహారం చెల్లించాలని కోరారు. అరాచక శక్తుల దాడిలో హత్యకు గురైన సిపిఎం సీనియర్ నాయకులు వినోదరావు రవికుమార్ 30వ వర్ధంతి కార్యక్రమం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు అజ్మీర శోభన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కే. నరేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, పేదల సంక్షేమానికి ఎన్నో చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వారికి ఆశించిన ప్రయోజనాలు అందడం లేదని విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మిక కుటుంబాలకు జీవనోపాధి కోసం తగిన ఆర్థిక సహాయం అందించాలని, లేనిపక్షంలో రైతు ఆత్మహత్యలు, ఆకలి చావులు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒకవైపు కరువు పరిస్థితులు, మరోవైపు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై విమర్శలు చేస్తూ ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను విస్మరించే పాలకులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. అనంతరం వినోదరావు రవికుమార్ చిత్రపటానికి పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వద్ద రామారావు పూలమాల వేసి నివాళులర్పించగా, పార్టీ జెండాను సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, సీనియర్ నాయకులు రాసబంటి పుల్లయ్య, పోతురాజు చంద్రరావు, షేర్ వెంకటేశ్వర్లు, కోరం అప్పారావు, గోకినపల్లి భారతలక్ష్మి, అజ్మీర రాందాస్, భూక్య శ్రీను, రాచర్ల రణధీర్, పుప్పాల రమాదేవి, వినోదరావు రవికుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం చెరువు, బుగ్గవాగుకు సీతారామ జలాలు..
గుడిపూడి తిరుమలరావు పట్టుదల!

గేట్ కారేపల్లితో పాటు పరిసర గ్రామాల చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యం..

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో అనుసంధానానికి కృషి



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): రైతుల సాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు గోదావరి జలాలను బయ్యారం చెరువు, బుగ్గవాగుకు అనుసంధానం చేయాలని కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు ఆకాంక్షించారు. ఈ అనుసంధానం జరిగితే గేట్ కారేపల్లితో పాటు పరిసర గ్రామాల్లోని చెరువులకు సాగునీరు అందించి, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆశీస్సులు, సహకారంతో ముందుకు సాగుతామని తిరుమల రావు తెలిపారు. అనుసంధానానికి అవసరమైన సాంకేతిక సర్వే, కాలువలు, పైప్‌లైన్ల నిర్మాణ ప్రతిపాదనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు జలాలు స్థానిక చెరువులకు చేరితే సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు భూగర్భ జలాలు మెరుగుపడి, రైతులకు రెండు పంటలు పండించుకునే అవకాశం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి చెరువుకు గోదావరి జలాలు అందించాలనే సంకల్పంతో ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్తామని గుడిపూడి తిరుమల రావు స్పష్టం చేశారు.

చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించాలని ప్రజావాణిలో కలెక్టర్ వినతిపత్రం

సామ సుజాత యాదవ రెడ్డి
మూడవ వార్డు కౌన్సిలర్



నల్లగొండ ప్రతినిధి నవంబర్ 9 లోకల్ గైడ్ : చండూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆవాస గ్రామాలైన లకినేనిగూడెం, అంగడిపేట చండూరు ప్రస్తుత ఎల్ నినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితుల్లో మార్పులు ఏర్పడి, అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు తగ్గి, కుటుంబ పోషణ భారంగా మారింది. చండూరు మున్సిపాలిటీ కాకముందు లకినేనిగూడెం, చండూరు మరియు అంగడిపేట గ్రామాలుగా ఉండేవి. మున్సిపాలిటీ కావడంతో లకినేనిగూడెం, చండూరు మరియు అంగడిపేట గ్రామాలు ఉపాధి హామీ పథకాన్ని కోల్పోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న ఉపాధి హామీ పథకం మాదిరిగానే మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న నిరుపేదలు, కూలీలు, వ్యవసాయ కార్మికులు ఉపాధి లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపాలిటీ పరిధిలోని పేద ప్రజలకు ఎల్ నీ నో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఉపాధి పనులు మంజూరు చేసి, ఉపాధి కల్పించవలసిందిగా కోరుకుంటున్నాను కార్యక్రమంలో కార్మిక శాఖ నాయకులు చేపూరి దశరథ యాదవ్ శోభ లలిత జానమ్మ పద్మ మల్లమ్మ గౌసియా తదితరులు పాల్గొన్నారు

గ్రామపంచాయతీలో అక్రమాల కలకలం!

ఒకే పనికి రెండు బిల్లులా
రూ.1.13 లక్షల నిధుల డ్రాపై అనుమానాలు!
ఉప సర్పంచ్ ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం
పంచాయతీ నిధుల వినియోగంపై విచారణ జరపాలని డిమాండ్



లోకల్ గైడ్ : అశ్వారావుపేట : గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న పంచాయతీ నిధులు ప్రజల అవసరాలకు వినియోగించాల్సింది పోయి, వాటి ఖర్చుల లెక్కల్లోనే అనుమానాలు తలెత్తుతున్నాయా? గ్రామస్థాయిలో పారదర్శక పాలన అందించాల్సిన పంచాయతీల్లోనే నిధుల వినియోగంపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయా? ఉట్టపల్లి గ్రామపంచాయతీలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఫిర్యాదు ఇప్పుడు ఈ ప్రశ్నలకు తావిస్తోంది. ఊట్టపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ సాధు జోసెఫ్ కులకర్ణి, గ్రామపంచాయతీలో జరుగుతున్న వ్యవహారాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అశ్వారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ప్రజా పాలనలో వినతిపత్రం సమర్పించారు.

ఒకే పనికి రెండు బిల్లులా

ఉప సర్పంచ్ సమర్పించిన ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించిన అంశం మోటార్ మార్పిడి పనికి సంబంధించిన బిల్లుల వ్యవహారం. గ్రామంలో పాత మోటార్ తొలగించి కొత్త మోటార్ ఏర్పాటు చేసిన పనికి సంబంధించి రూ.17,850 బిల్లు చూపించగా, అదే పనికి సంబంధించిన మరో నోట్ ఫైల్ ద్వారా రూ.1,13,408 పంచాయతీ నిధుల నుంచి డ్రా చేసినట్లు తనకు తెలిసిందని ఉప సర్పంచ్ ఆరోపించారు. ఒకే పనికి సంబంధించి రెండు వేర్వేరు మొత్తాలు ఎలా నమోదయ్యాయి నిజంగా ఎంత ఖర్చు చేశారు? పనికి సంబంధించిన కొలతల పుస్తకం (ఎం.బి.), బిల్లులు, వోచర్లు, తీర్మానాలు ఏమి చెబుతున్నాయి? అనే ప్రశ్నలకు అధికారుల పరిశీలనలోనే సమాధానం లభించాల్సి ఉంది.

పాలకవర్గానికి తెలియకుండానే పాలన సాగుతోందా

గ్రామపంచాయతీలో చేపట్టే అభివృద్ధి పనులు, నిధుల ఖర్చుల వివరాలు పాలకవర్గ సభ్యులకు, ఉప సర్పంచ్‌కు తెలియజేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ భర్త జోక్యం కూడా పాలనలో ఉందని ఆరోపించారు. గ్రామపంచాయతీ అనేది ఒక్కరి సొంత వ్యవహారం కాదు. సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి అందరికీ నిర్దిష్ట బాధ్యతలు ఉంటాయి. గ్రామానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చుకు లెక్క ఉండాలి. ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు నిజమైతే అది ప్రజాస్వామ్య స్థానిక పాలన స్ఫూర్తికే విరుద్ధం.

అధికారుల తనిఖీ ఎక్కడ

ప్రభుత్వ నిధులు డ్రా చేసే సమయంలో సంబంధిత బిల్లులు, పనుల వివరాలు, కొలతల పుస్తకాలు, చెల్లింపుల ఆధారాలు సక్రమంగా పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ఒకే పనికి సంబంధించి రెండు మొత్తాలు నమోదైనట్లు ఫిర్యాదు వచ్చినప్పుడు వాటిని కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రూ.17,850, రూ.1,13,408 చెల్లింపుల వివరాలను బ్యాంకు లావాదేవీలు, ఎం.బి. రికార్డులు, బిల్లులు, పనుల వాస్తవ పరిస్థితితో సరిపోల్చి చూడాలి.

ప్రజాధనం ఎవరి సొంతం కాదు!

గ్రామపంచాయతీ నిధులు ప్రజలు చెల్లించే పన్నులు, ప్రభుత్వ గ్రాంట్లు, ప్రజల అభివృద్ధి కోసం కేటాయించిన సొమ్ము. ఆ నిధులపై ప్రతి గ్రామస్థుడికి ప్రశ్నించే హక్కు ఉంది. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన నిధులు పారదర్శకంగా ఖర్చవుతున్నాయా లేదా అన్నది తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. ఉప సర్పంచ్ చేసిన ఆరోపణలపై మండల స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులను పరిశీలించి, వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి కూడా తమ వివరణ ఇచ్చే అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామపంచాయతీ నిధుల ఖర్చుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా? పాలకవర్గ సభ్యులకు ప్రతి పనిపై సమాచారం ఇస్తున్నారా? ఒకే పనికి రెండు బిల్లుల వ్యవహారంపై అధికారులు విచారణ చేపడతారా? గ్రామాభివృద్ధి పేరుతో ఖర్చవుతున్న ప్రతి రూపాయికి లెక్క చెబుతారా ఇది కేవలం ఒక గ్రామానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీలో పారదర్శక పాలనకు సంబంధించిన ప్రశ్న. గ్రామాభివృద్ధి పేరుతో నిధుల దుర్వినియోగానికి ఎక్కడా అవకాశం ఉండకూడదు. ప్రజాధనానికి కాపలాదారులుగా ఉండాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు.

కరీంనగర్ జిల్లాలో ఎన్ఎల్ ఎం పథకం అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

సుమారు 40 ప్రాజెక్టుల్లో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు
పశుసంవర్ధక శాఖ అధికారుల, బ్యాంక్ అధికారుల పాత్రపై చర్యలు తీసుకోవాలి



కరీంనగర్ నవంబర్ 9 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ఎన్ఎల్ఎం పథకం అమలులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ నిధులను కాపాడాలని కోరుతూ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రినేత కలసి జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, పశుసంవర్ధక రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా అమలు చేస్తున్న ఈ పథకం కరీంనగర్ జిల్లాలో అక్రమాలకు వేదికగా మారుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.జిల్లాలో సుమారు 40 మంది లబ్ధిదారులకు గొర్రెలు, కోళ్ల పెంపకం ప్రాజెక్టుల కింద ఒక్కో ప్రాజెక్టుకు సుమారు రూ.కోటి వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించినట్లు తెలుస్తోందని, ఇందులో రూ.50 లక్షల ప్రభుత్వ సబ్సిడీ, రూ.40 లక్షల బ్యాంకు రుణం, రూ.10 లక్షల లబ్ధిదారుడి పెట్టుబడి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. 98 శాతం మంది లబ్ధిదారులు ప్రాజెక్టు రిపోర్ట్ కు అనుగుణంగా షెడ్ లు వేయలేదని, గోర్లు , మేకలు కోళ్లు లేకుండానే పాత్ర ?పశు సంవర్ధక శాఖ అధికారుల, బ్యాంక్ అధికారుల లబ్ధిదారులతోకలసి పెద్ద ఎత్తున అవినీతికి పాలుపడ్డారని అన్నారు. అవినీతికి పలుపడ్డ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమోదించిన ప్రాజెక్టు నివేదికలకు అనుగుణంగా షెడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం, పాత షెడ్లను కొత్త నిర్మాణాలుగా చూపించడం, క్షేత్రస్థాయిలో గొర్రెలు, కోళ్లు లేకున్నా ఉన్నట్లు చూపించడం, తప్పుడు ఫోటోలు, బిల్లులు, నివేదికలు సమర్పించినట్లు అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలకు సంబంధించి తమ వద్ద ప్రాజెక్టు రిపోర్టులు, షెడ్ల నిర్మాణాల వివరాలు, ఇతర పత్రాలు, ఆధారాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులకు రుణాలు మంజూరు చేసిన బ్యాంకుల అధికారుల పాత్రపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల క్షేత్రస్థాయి తనిఖీలు, రుణాల విడుదల, బిల్లుల ధృవీకరణ ప్రక్రియలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా పశుసంవర్ధక శాఖ అధికారుల తనిఖీ నివేదికలు, ధృవీకరణలు, సబ్సిడీ విడుదలకు సంబంధించిన రికార్డులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్వతంత్ర విచారణ బృందాన్ని నియమించి, ప్రతి ప్రాజెక్టును ప్రత్యక్షంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.ఎనై ఎల్ఎం పథకం కింద లబ్ధి పొందిన సుమారు 40 ప్రాజెక్టులపై సమగ్ర విచారణ జరపాలని, షెడ్లు, గొర్రెలు, కోళ్ల వాస్తవ పరిస్థితులను ప్రాజెక్టు నివేదికలతో పోల్చి పరిశీలించాలని, బ్యాంకు రుణాలు, సబ్సిడీ నిధుల వినియోగంపై ప్రత్యేక ఆర్థిక ఆడిట్ నిర్వహించాలన్నారు.సంబధిత బ్యాంకు అధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారుల పాత్రపై విచారణ జరపాలని, అక్రమాలు నిర్ధారణ అయితే ప్రభుత్వ సబ్సిడీ నిధులను రికవరీ చేయాలని, బాధ్యులైన లబ్ధిదారులు, అధికారులు ఇతర వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, నిజమైన అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా రాజకీయ, అధికారిక ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాత విచారణ జరపాలని బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులను కాపాడాలి ఎన్ ఎల్ఎం పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి -- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

రాష్ట్ర అధ్యక్షులు తారాల జగదీష్
నల్లగొండ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్
వినతి పత్రం అందచేయుట



నలగొండ ప్రతినిధి లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మోడల్ స్కూల్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ కార్యాచరణలో భాగంగా మీ-జూజ స్టీరింగ్ కమిటీ సభ్యులు , ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్ గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం జరిగింది. జూజ నాయకులు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు గత 13 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మోడల్ స్కూల్స్‌ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి 010 హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా వేతనాల చెల్లింపు, పెండింగ్‌లో ఉన్న ణూూ బకాయిల విడుదల, ణూూ మ్యాచింగ్ గ్రాంట్ బకాయిల చెల్లింపు, ంలకు జూన్ 2013 నుంచి సోషనల్ సర్వీస్ కల్పించడం, అర్హులైన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం, ఉద్యోగులందరికీ జుూూ అమలు చేయడం, హౌర్లీ బేసిస్ ఉపాధ్యాయులకు కనీస వేతనం రూ.35,000 చెల్లించడం, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం తదితర సర్వీస్, ఆర్థికపరమైన సమస్యలను వివరించారు. మీ జూజ నాయకులు ,ూమీూ ూ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు గత 13 సంవత్సరాలుగా విద్యారంగానికి విశేష సేవలు అందిస్తున్నప్పటికీ, వారి న్యాయమైన సమస్యలు నేటికీ పరిష్కారం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 194 మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న సుమారు 3,000 మంది రెగ్యులర్ ఉద్యోగుల, 200 మంది హౌర్లీ బేసిస్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు కలెక్టర్ పరిశీలించి, సంబంధిత ఉన్నతాధికారులు మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జూజ నాయకులు తెలిపారు ప్రభుత్వం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపే వరకు మీ-జూజ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా, ఐక్యంగా దశలవారీ ఉద్యమ కార్యాచరణను కొనసాగిస్తామని ఈ నెల 17 వ తేదీ లోపు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే ఈ నెల 17 డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముట్టడి కి కూడా వెనకాడమని మీ జూజ నాయకులు స్పష్టం చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సయ్యద్ సలీం, అక్కెనేపల్లి శ్రీనివాస్, అనిల్ కుమార్, సత్తయ్య, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు , ఫస్సీ అహమ్మద్, పురుషోత్తం, ఖలీల్ అహమ్మద్, ప్రదీప్, నరేంద్ర బాబు, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమర్తి రెండెన్న

బానోత్ సుందర్‌లాల్ ఆగ్రహం..

కారేపల్లి ఉర్దూ పాఠశాల మూసివేతపై బిఆర్ఎస్ భగ్గు!

మైనారిటీల విద్యా హక్కులను కాలరాస్తే సహించేది లేదు..

పాఠశాలను తక్షణమే పునఃప్రారంభించాలి: సుందర్‌లాల్

మైనారిటీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోంది.. పోరాటానికి సిద్ధం: కారేపల్లి మండల మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉర్దూ పాఠశాల మూతపడటంపై బిఆర్ఎస్ నాయకుడు బానోత్ సుందర్‌లాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీ విద్యార్థులకు విద్యను అందించాల్సిన పాఠశాల మూతపడటం అత్యంత బాధాకరమని, దీనివల్ల మైనారిటీ పిల్లల విద్యా భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యమే ఇందుకు కారణమని విమర్శించారు. ఈ సందర్భంగా బానోత్ సుందర్‌లాల్ మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీలకు తామే అండగా ఉంటామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, కారేపల్లిలో ఉర్దూ పాఠశాల మూతపడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మైనారిటీల ఓట్ల కోసం హామీలు ఇచ్చే నాయకులకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, ఉర్దూ భాష పరిరక్షణపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రపంచ ఉర్దూ దినోత్సవం సందర్భంగా ఉర్దూ పాఠశాల మూతపడటం మరింత విచారకరమని పేర్కొన్నారు. కారేపల్లి మండల మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ.. ఉర్దూ పాఠశాల అనేది కేవలం విద్యాబోధన కేంద్రం మాత్రమే కాదని, మైనారిటీ పిల్లల భాషా, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. పాఠశాల మూతపడటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పాఠశాలను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనారిటీల విద్యా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కారేపల్లి ఉర్దూ పాఠశాలను తక్షణమే పునఃప్రారంభించాలని బానోత్ సుందర్‌లాల్, షేక్ గౌసుద్దీన్ డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే మైనారిటీల పక్షాన బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, సింగరేణి మండల బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

డిసెంబర్ 17 నుంచి 20 వరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు పోటీలు

హోటళ్లలో త్రాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలి

ప్రతి హోటల్‌కు ఒక లైజన్ అధికారిని నియమించి సమన్వయం చేయాలి

వైద్య సేవలు అందుబాటులో ఉంచాలి





ఖమ్మం, నవంబర్ -09: లోకల్ గైడ్: స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో డిసెంబర్ 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో ఖేలో ఇండియా పోటీల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖేలో ఇండియా జాతీయస్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణపై ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయస్థాయి పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు, సహాయక సిబ్బంది, సాంకేతిక నిపుణులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పోటీ కోసం మొత్తం 134 మంది జిల్లాకు వస్తున్నారని ఇందులో 64 మంది క్రీడాకారులు, 20 మంది సహాయక సిబ్బంది, 20 మంది సాంకేతిక సిబ్బంది, 24 మంది క్రీడా వాలంటీర్లు, ఇతరులు ఉంటారని తెలిపారు. వీరికి అవసరమైన వసతి సదుపాయాల కోసం చెకిలిస్ట్ ప్రకారం మొత్తం 74 గదులను ముందస్తుగా బుక్ చేయాలని ఆదేశించారు. క్రీడాకారులు, సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు లేకుండా 22 వాహనాలను ఏర్పాటు చేయాలని, వాహనాలు, హోటళ్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. స్టేడియంలో, ప్రతి హోటల్‌లో త్రాగునీరు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి హోటల్‌కు ఒక లైజన్ అధికారిని నియమించి, సంబంధిత హోటల్ యాజమాన్యంతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవే క్షించాలని ఆదేశించారు. పోటీలు జరిగే సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియానికి చేరుకునే రహదారులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, ఇతర మౌళిక సదుపాయాల పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. క్రీడా శాఖ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పోటీల సమయంలో క్రీడాకారులకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, సమీప ఆసుపత్రుల్లో అవసరమైన పడకలను ముందుగానే రిజర్వ్ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రామానుజం, డిఎస్ఓ సునీల్ రెడ్డి, ఆర్టీఓ జగదీష్, ఫైర్ అధికారి బి.అజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి. రంజిత్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 9 (లోకల్ గైడ్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 49 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 27, సర్వే ల్యాండ్స్ 4, పంచాయతీ రాజ్ 3, ఇరిగేషన్ 3, మున్సిపాలిటీ 3,మండల పరిషత్ 2, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, ఉపాధి కల్పన,మైన్స్, విద్య, ట్రాన్స్పోర్ట్, పంచాయతీ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పీడీ అలివేలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పందెం వాగు నాలాలోకి మురుగు నీటిని మళ్లించొద్దు

వర్షపు నీటి కాలువ పేరుతో మురుగునీటి పైప్‌లైన్ ప్రతిపాదనపై అభ్యంతరం

సీఎంసీ కమిషనర్‌కు పందెం వాగు పరిరక్షణ సమితి ఫిర్యాదు



గండిపేట, నవంబర్ 9 లోకల్ గైడ్ : నార్సింగి సర్కిల్ మణికొండ జాగీర్ పరిధిలోని పందెం వాగు నాలాలోకి వర్షపు నీటి కాలువ పేరుతో మురుగునీటిని మళ్లించడం చట్టవిరుద్ధమని పందెం వాగు పరిరక్షణ సమితి ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. యాంబియన్స్ కోర్ట్‌యార్డ్ నుంచి పందెం వాగు నాలా వరకు ప్రతిపాదించిన వెడల్పాటి పైప్‌లైన్‌ను వర్షపు నీటి కాలువగా పేర్కొంటున్నప్పటికీ, దాని అసలు ఉద్దేశ్యం, రూపకల్పన, పర్యావరణంపై పడే ప్రభావాలపై సమితి ప్రతినిధులు పలు సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో గోల్డెన్ టెంపుల్, లక్ష్మీనగర్ కాలనీ, అంజలి గార్డెన్స్, అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని రోడ్ నంబర్ 30 ప్రాంతాల్లోనూ వర్షపు నీటి కాలువల పేరుతో భూగర్భ మురుగునీటి పారుదలకు సంబంధించిన పనులు జరిగినట్లు వారు ఆరోపించారు. ఈ అంశాలపై గతంలో ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత పైప్‌లైన్ పనుల ఉద్దేశ్యం, డిజైన్, సాంకేతిక అనుమతులను స్వతంత్రంగా పరిశీలించి నిర్ధారించాలని, అప్పటివరకు ఆ పనులను నిలిపివేయాలని పందెం వాగు పరిరక్షణ సమితి కోరింది. అదే సమయంలో పంచవటి కాలనీ నుంచి శ్రీరామ్‌నగర్ కాలనీ వరకు ప్రతిపాదించిన బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను యథావిధిగా కొనసాగించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. పందెం వాగు పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత దృష్ట్యా ఈ అంశంపై అధికారులు పారదర్శకంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆకర్షణీయమైన పొదుపు, బీమా పథకాలు

పిల్లల భవిష్యత్తుకు భరోసా.. కుటుంబాలకు ఆర్థిక రక్షణ

కడ్తాల శాఖ మేనేజర్ సువర్చల



లోకల్ గైడ్ కడ్తాల, నవంబర్ 9: సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక భద్రతే లక్ష్యంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు పలు ఆకర్షణీయమైన పొదుపు, జీవిత బీమా పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని కడ్తాల శాఖ మేనేజర్ ఎన్. సువర్చల తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల ఉన్నత చదువులు, వివాహాలు, కుటుంబ భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ పొదుపు అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేలా రూపొందించిన స్మార్ట్ స్కాలర్ చైల్డ్ ప్లాన్, స్మార్ట్ ప్లాటినా యంగ్ అచీవర్ పథకాలకు ఖాతాదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఖాతాదారుల ఆర్థిక స్థోమతను బట్టి కనిష్టంగా రూ.50 వేల నుంచి గరిష్ట పరిమితి లేకుండా పొదుపు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఏడు లేదా పది సంవత్సరాల కాలపరిమితితో ప్రీమియం చెల్లించే సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. ప్రమాద, జీవిత బీమాతో ఆర్థిక భరోసాకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా బీమా పథకాలను కూడా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఏడాదికి కేవలం రూ.20 చెల్లించి రూ.2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని వివరించారు. ప్రస్తుతం ఖాతాదారుల పొదుపు మొత్తాలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తోందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న ప్రత్యేక పొదుపు, బీమా పథకాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన పెంచుకొని తమ కుటుంబాల ఆర్థిక భద్రత కోసం సద్వినియోగం చేసుకోవాలని శాఖ మేనేజర్ సువర్చల పిలుపునిచ్చారు.

వినతిపత్రం సమర్పించిన నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం.

ఖమ్మం జిల్లా కలెక్టర్

గౌ .శ్రీ టి.ఎస్. దివాకర్ గారికి

మెడికల్ కాలేజీ మరియు అన్ని ప్రభుత్వ సంస్థలలో

'బార్బర్' పోస్టులను నాయీ బ్రాహ్మణులకే

కేటాయించాలి.

రాష్ట్రవ్యాప్త అమలుకు ప్రత్యేక జీవో జారీకి కృషి

చేయాలి.



ఖమ్మం, నవంబర్,9: లోకల్ గైడ్ బ్యూరో: ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర్ గారిని తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం ఖమ్మం నగర కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కులవృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నాయీ బ్రాహ్మణ వర్గం కాలక్రమేణా తీవ్ర సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సవాళ్లు ఎదురై మా కుటుంబాలు తీవ్ర జీవనోపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వినతిపత్రంలో పొందుపరిచిన ముఖ్య డిమాండ్లు: మెడికల్ కాలేజీలో పోస్టుల కేటాయింపు: ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ & హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న బార్బర్ (క్షౌరకుడు) ఉద్యోగ పోస్టులను 100% కులవృత్తిదారులైన నాయీ బ్రాహ్మణ వర్గానికే కేటాయించాలి.ప్రభుత్వ సంస్థలలో ప్రాధాన్యత: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, బీసీ/ఎస్సీ/ఎస్టీ హాస్టళ్లు, జైళ్లు, పోలీస్ శిక్షణ కేంద్రాలు మరియు ఇతర ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో బార్బర్/క్షౌర వృత్తికి సంబంధించిన ఉద్యోగాలు లేదా కాంట్రాక్టు పనులను మా వర్గానికే కేటాయించాలి. రాష్ట్రవ్యాప్త జీవో (+.ా.) జారీకి కృషి: ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో క్రమబద్ధంగా అమలు చేయడానికి వీలుగా ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ అయ్యేలా కలెక్టర్ గారు తమ వంతు సిఫార్సు చేయాలి. ఆధునిక పరికరాలు & ఆర్థిక సహాయం: ఆధునిక పద్ధతిలో సేవలు అందించడానికి నాయీ బ్రాహ్మణ యువతకు అడ్వాన్స్‌డ్ బార్బరింగ్ కిట్లు అందించడంతో పాటు స్వయం ఉపాధి కోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు కల్పించాలి. ఆరోగ్య భద్రత & ప్రమాద భీమా: కెమికల్ ఉత్పత్తులతో పనిచేస్తూ ఆరోగ్య సమస్యల బారిన పడుతున్న కులవృత్తిదారులకు ఉచిత ఆరోగ్య భద్రత , ప్రమాద భీమా సదుపాయం కల్పించాలి. మా విజ్ఞప్తులపై జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎస్. దివాకర్ గారు సానుకూలంగా స్పందించి, నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం:సింగారపు చంద్రమౌళి (నగర అధ్యక్షులు) సింగారపు కృష్ణ (నగర ప్రధాన కార్యదర్శి) రాసమల్ల జానీ (వర్కింగ్ ప్రెసిడెంట్) జంపాల జంపన్న (ఐక్యవేదిక జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్) కూసుమంచి మండల నాయకులు జంపాల రమేష్, ఉపేందర్, సాయి మరియు ఇతర నాయకులు, సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం, ఖమ్మం నగర కమిటీ

వెలుగుమట్ల బాధితులపై కేసులు కాదు.. ఇళ్లు కూల్చిన అధికారులపై కేసులు పెట్టాలి

మాపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి..

బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి : డాక్టర్ విశారదన్ మహారాజ్





ఖమ్మం, నవంబర్ 9: లోకల్ గైడ్ బ్యూరో : వెలుగుమట్ల భూదాన భూముల పోరాటానికి సంబంధించి డాక్టర్ విశారదన్ మహారాజ్‌పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా వెలుగుమట్ల భూదాన భూముల్లో నివాసముంటున్న పేదలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున ఇళ్ల నుంచి బయటకు పంపించి ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని అన్నారు . రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించిన అధికారులు, ప్రభుత్వంపై కేసులు నమోదు చేయాల్సిందిపోయి, బాధితుల తరఫున పోరాడుతున్న తమపై కేసులు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. తమ పోరాటాల ఫలితంగా 300 మంది బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వం గతంలో చేసిన తప్పును అంగీకరించినట్లేనని పేర్కొన్నారు . తమపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకొని బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . వెలుగుమట్లలో ఇంకా 20 ఎకరాల భూమి అందుబాటులో ఉందని , అర్హులైన మిగతా బాధితులను గుర్తించి వారికి కూడా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని , లేనిపక్షంలో మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు . జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ.. ఇది అణగారిన కులాల ఆత్మగౌరవ పోరాటమని, స్థానిక ఎమ్మెల్యే ఇకనైనా తన వైఖరిని మార్చుకొని మిగిలిన అర్హులైన బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ప్రముఖ న్యాయవాది వంజాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పోరాట యోధులపై పెట్టిన తప్పుడు కేసులను పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు గర్జన్ , జేఏసీ జిల్లా కన్వీనర్ కేతవరపు కృష్ణారావు , కో-కన్వీనర్ రాజేష్ , కమిటీ సభ్యులు కటకం లక్ష్మి , కృష్ణ , ఉదయ్ , నవ్య , నరేష్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 9: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా సోమవారం నాటికి 131 వరోజులకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ రవికుమార్ గౌడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు.అన్నదాన కార్యక్ర మంసత్యనారాయణస్వామి చౌరస్తాలో నిర్వ హించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్వాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సభకు తరలిన కృష్ణ మండల రైతులు,కాంగ్రెస్ శ్రేణులు



కృష్ణ నవంబర్ 9:కొండంగల్ నియోజకవర్గంలోని హకింపేటలో సోమవారం జరిగిన రైతు మేళా సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కృష్ణ మండలం నుంచి వివిధ గ్రామలకు చెందిన రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,భారీ సంఖ్యలో ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు.తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు విజయప్ప గౌడ, యూత్ అధ్యక్షులు సర్పరాజ్, సర్పంచులు ,కమ్మలమ్మ పోలీస పాటిల్ , లింగప్ప, , తాయమ్మ, నాయకులు రవి గౌడ పోలీస్ పాటిల్, సంతోషం గౌడ, మారెప్ప, శంక్రమ్మ , గౌరప్ప , వెంక టేష్, వాకిటి నారాయ ణ,తమ్మప్ప, , మడుగు వెంకటేష్, శంకర్ గౌడ, రైతులు తదితరులు తరలి వెళ్లారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

అనంతగిరిపల్లి 20వ వార్డు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి

శ్రీ శ్రీ - దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులతో



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ అనంతగిరిపల్లి రాజీవ్ గృహకల్ప 20వ వార్డు ప్రజలందరికీ స్థానిక కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ ఉండాలని ఆమె మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. వార్డు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తరుణంలో, ప్రజలందరూ పండుగను సురక్షితంగా ఆనందంగా జరుపుకోవాలని ఆమె కోరారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పర్వదినం అందరి జీవితాల్లోనూ చీకట్లను తొలగించి, సిరిసంపదలను ప్రసాదించాలని దీవించారు. ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని, వార్డును అన్ని రంగాల్లోనూ మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎవరి హద్దుల్లో వాళ్ళు ఉంటే మంచిది.

విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వాట్సాప్ మెసేజ్ పంపే వారిపై ఎమ్మెల్యే మట్టా

రాగమయి దయానంద్ ఆగ్రహం

పదవులు ఉన్నా.. లేకపోయినా ప్రజల మధ్యే ఉంటాం..

30 ఏళ్లుగా ప్రజాసేవలోనే ఉన్నాం

విలేకరుల సమావేశంలో ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే



సత్తుపల్లి: నవంబర్ 9, లోకల్ గైడ్: మహిళా ప్రజాప్రతినిధులను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న అనుచిత, అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అయితే ఆ విమర్శలు హుందాగా, నిర్మాణాత్మకంగా ఉండాలని హితవు పలికారు. వ్యక్తిగత దూషణలకు, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత 30 సంవత్సరాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్నామని, ఎన్నో ఏళ్లుగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా తాము ప్రజల కోసం పనిచేస్తున్నప్పుడు మాట్లాడని కొందరి నోళ్లు ఇప్పుడు ఎందుకు లేస్తున్నాయని ప్రశ్నించారు. పదవులు ఉన్నప్పుడు మాత్రమే ప్రజల్లో ఉండేవాళ్లం కాదని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, వాటిని స్వాగతిస్తామని, కానీ మహిళా ప్రజాప్రతినిధుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడటం, అసత్య ఆరోపణలు చేయడం సహించబోమని రాగమయి దయానంద్ తేల్చిచెప్పారు. ప్రజలకు సేవ చేయడమే తమకు తెలిసిన రాజకీయమని, వ్యక్తిగత విమర్శలకు భయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదం, నమ్మకమే తమ బలమని.. ఎన్ని విమర్శలు ఎదురైనా ప్రజాసేవలో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు!

దివ్యాంగుల హక్కుల సాధన కోసం కొడంగల్‌లో నిరసనకు పిలుపు..

కావలి నర్సింహులును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు.



లోకల్ గైడ్/బంట్వారం: ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు విమర్శించారు. హామీల అమలును డిమాండ్ చేస్తూ సోమవారం ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో తలపెట్టిన నిరసన ధర్నా నేపథ్యంలో బంట్వారం పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని తెలిపారు. అక్రమ అరెస్టులతో దివ్యాంగుల హక్కుల ఉద్యమాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. దివ్యాంగుల నెలవారీ పింఛన్‌ను రూ.4,016 నుంచి రూ.6,016కు పెంచాలని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు అర్హులైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని, చదువుతో సంబంధం లేకుండా నడవలేని దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలు అందించాలని కోరారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయడంతో పాటు ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ స్థాయి పోలీసు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్ల లీకేజీ సమస్యకు పరిష్కారం!

-- డిపో మేనేజర్ నమ్రత చొరవతో పూర్తయిన మరమ్మతులు

--- గత ఆరు రోజులుగా ప్రయాణికులకు అందుబాటులో మరుగుదొడ్ల సౌకర్యం





వికారాబాద్, లోకల్ గైడ్ జిల్లా బ్యూరో ప్రతినిధి: వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోని ప్రజా మరుగుదొడ్లలో గతంలో తలెత్తిన పైప్‌లైన్ లీకేజీ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా, బస్టాండ్ ప్రాంగణంలో పరిశుభ్రతను కాపాడే ఉద్దేశంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మరమ్మతుల నిమిత్తం నాలుగు రోజుల పాటు మరుగుదొడ్ల వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు.

డిపో మేనేజర్ నమ్రత ప్రత్యేక చొరవ

మరుగుదొడ్ల లీకేజీ సమస్యపై వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ నమ్రత ప్రత్యేకంగా దృష్టి సారించారు. సమస్యను పరిశీలించి వెంటనే పారిశుద్ధ్య, సాంకేతిక సిబ్బందిని అప్రమత్తం చేసి మరమ్మతు పనులు చేపట్టారు. ఆమె ప్రత్యక్ష పర్యవేక్షణలో పైప్‌లైన్ లీకేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించారు. నాలుగు రోజులుగా ప్రయాణికులకు అందుబాటులో సౌకర్యం మరమ్మతు పనులు పూర్తయిన అనంతరం మరుగుదొడ్లను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. గత నాలుగు రోజులుగా ప్రయాణికులు ఈ మరుగుదొడ్లను వినియోగించుకుంటున్నారు. దీంతో బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు ఎంతో సౌకర్యం కలుగుతోంది. సమస్యను సకాలంలో పరిష్కరించి సౌకర్యాన్ని పునరుద్ధరించిన డిపో మేనేజర్ నమ్రతతో పాటు ఆర్టీసీ సిబ్బందిపై ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరిశుభ్రతకు ప్రయాణికులు సహకరించారు

ప్రజా మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు సూచిస్తున్నారు. ప్రయాణికులు మరుగుదొడ్లను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, బస్టాండ్ పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుదాం

పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్దాం!

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర (టీజేపి) అధ్యక్షులు కుతాడి శివరాజ్ పిలుపు



కరీంనగర్ నవంబర్ 9 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్: రాష్ట్ర కార్యాలయాలు 09/11/2026 కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల సాధన కోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజా ఉద్యమాల ద్వారా తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్. జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య. వరంగల్ జిల్లా ఇంచార్జ్ ముత్యం అశోక్ రెడ్డి. టి వినోద్ కుమార్. ఉపేందర్. రమేష్ గౌడ్. ఆనందం రెడ్డి. శ్రీనివాస్. శివకుమార్. రఘు యాదవ్. గందే కొమురయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారుప్రజా సమస్యలపై పోరాడుదాం - -

పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్దాం!

పార్టీ కార్యకర్తలకు తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర (టీజేపి) అధ్యక్షులు కుతాడి శివరాజ్ పిలుపు కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల సాధన కోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజా ఉద్యమాల ద్వారా తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్. జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య. వరంగల్ జిల్లా ఇంచార్జ్ ముత్యం అశోక్ రెడ్డి. టి వినోద్ కుమార్. ఉపేందర్. రమేష్ గౌడ్. ఆనందం రెడ్డి. శ్రీనివాస్. శివకుమార్. రఘు యాదవ్. గందే కొమురయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు.. సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆత్మీయ వేడుకలు!

ఇందిరమ్మ లబ్ధిదారుల కుటుంబాలతో సంబరాలు..

పట్టు వస్త్రాల పంపిణీ । ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి







కారేపల్లి (సింగరేణి), నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలం మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపుతూ గ్రామ సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ఆత్మీయంగా పండుగ వేడుకలు నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన బానోత్ రమాదేవి--కోటేష్, పస్తాం యాకమ్మ--శంకర్ కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి సంబరాల్లో పాల్గొని వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది నిరుపేదలకు భరోసానిస్తోందని అన్నారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ, సహకారం, నిరంతర కృషితో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణాల విషయంలో అర్హులైన పేదలకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో సింగరేణి మండలాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. పండుగ వేళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాల మధ్య గడిపి, పట్టు వస్త్రాలు అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సంతోషాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ లాలుమంగా, ఇందిరమ్మ డైరెక్టర్లు అజ్మీర నరేష్, కిలారి లక్ష్మి, అప్పారావు, బట్టు నరసయ్య, బానోత్ నాగేష్, భూతం రామచందర్, గ్రామ పెద్దలు పాపా నాయక్, పస్తాం వెంకన్న, అజ్మీర శారద, రావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి నియోజకవర్గం తిమ్మాకపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొగిలి పద్మ, మొగిలి శ్యామల, మంగలి రాజవ్వ, మంగలి లక్ష్మి, పంగ వనిత నూతన గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా దీపావళి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ..







లోకల్ గైడ్ (9నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా కేంద్రం లో గార్గు ల్ తిమ్మక్ గ్రామం లో చాలా సంవత్సరాలుగా సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఎదురుచూస్తున్న మొగిలి పద్మ, మొగిలి శ్యామల, మంగలి రాజవ్వ, మంగలి లక్ష్మి, పంగ వనిత కుటుంబాలకు ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారి ఆనందంలో భాగస్వామ్యం అవ్వడం జరిగింది . ఈ సందర్భంగా మొగిలి పద్మ, మొగిలి శ్యామల, మంగలి రాజవ్వ, మంగలి లక్ష్మి, పంగ వనిత దంపతులకు స్వీట్లు తినిపించి దీపావళి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చి వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ

-సిద్దిపేట వేదికగా ఇందిరమ్మ బీమా,

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం.. మిరియాల ప్రీతమ్



హైదరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మిరియాల ప్రీతమ్ తెలిపారు. ఈ సభ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ బీమా పథకాన్ని, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే నవంబర్ 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజా సంక్షేమం, మహిళల సాధికారత, అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి, ఎస్సీలకు, ఎస్టీలకు వేర్వేరుగా ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. ఫైర్ సర్వీస్ యాక్ట్-1999 సవరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. న్యాయశాఖలో 136 పోస్టుల భర్తీకి ఆమోదం తెలపడం నిరుద్యోగులకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని మిరియాల ప్రీతమ్ తెలిపారు. ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

మిడ్జిల్‌లో నేడు విద్యుత్ కోత మధ్యాహ్నం మిడ్జిల్ ఫీడర్ నిలిపివేత



మిడ్జిల్ నవంబర్ 9 (లోకల్ గైడ్) : మండలంలోని 33/11 కేవీ మిడ్జిల్ సబ్‌స్టేషన్‌లో సోలార్ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం (నవంబర్ 10) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ గౌడ్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు 33/11 కేవీ మిడ్జిల్ టౌన్ ఫీడర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. కావున మిడ్జిల్ గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

ప్రజల నుంచి 29 వినతుల స్వీకరణ- సమస్యల పరిష్కారానికి

అధికారులకు ఆదేశాలు



సైబరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులను అధికారులకు అందజేశారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 వినతులు స్వీకరించారు. సర్కిళ్ల వారీగా శేరిలింగంపల్లి సర్కిల్‌లో 8, మియాపూర్ సర్కిల్‌లో 5, అమీన్‌పూర్ సర్కిల్‌లో 3, నర్సింగి సర్కిల్‌లో 5, పటాన్‌చెరు సర్కిల్‌లో 2, జోనల్ కార్యాలయంలో 6 వినతులు అందాయి. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుకు ప్రాధాన్యతనిస్తూ, నిర్దిష్ట సమయంలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండ్డి

గుడిసె వాసులకు పట్టాలిచ్చి, పక్కా గృహాలు నిర్మించాలి.

ఓరుగంటి సాంబయ్య.

సిపిఎం పార్టీ ఖాజీపేట మండల కార్యదర్శి.




హనుమకొండ జిల్లా (ప్రతినిధి, నవంబర్ 09లోకల్ గైడ్ న్యూస్) : సోమవారం రోజున గ్రీవెన్స్ లో సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ విన్నపం.న్యూ శాయంపేట 31వ డివిజన్ కందుల బండ ప్రాంతంలోని సర్వే నెంబర్ 579 గల ప్రభుత్వ భూమిలో గతంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టాలిచ్చి పక్క గృహాలు నిర్మించాలని సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ రవీందర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ సర్వేనెంబర్ 579 గల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమిస్తుంటే ఆ భూమి ప్రభుత్వానికి చెందినదని సిపిఎం పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలోని ఇండ్లు లేనటువంటి పేద ప్రజలను సమీకరించి ఆ భూమిలో గుడిసెలు వేయించామని పేద ప్రజలకు ఇవ్వడానికి ఇష్టం లేని ప్రభుత్వం, రెవిన్యూ అధికారులు పోలీసు వారితో కలిసి ఆ గుడిసెలను బలవంతంగా తొలగించారని పేద ప్రజలు వేలాది రూపాయలు నష్టపోయారని ఆ స్థలంలో లక్షల రూపాయల మట్టి పోసి ప్రజలు చదును చేసుకుని గుడిసెలు వేసుకుని నివసిస్తున్న క్రమంలో అనేక దాడులు చేసి వారికి నిలువ నీడ లేకుండా అక్కడి నుండి గెంటివేశారని గుడిసెలు తొలగించాక ఆ భూమిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమిస్తు అక్రమ నిర్మాణాలు చేయబడుతుంటే సిపిఎం పార్టీ అనేక విధాలుగా కాజీపేట తహసిల్దార్, జిల్లా కలెక్టరేట్ వద్ద అనేక నిరసనలు, ధర్నాలు, వినతి పత్రాలు, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించిన ఫలితంగా ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు ఆ భూమిని సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అని చుట్టూ కంచవేశారని సిపిఎం పోరాట ఫలితంగా రక్షించబడిన ఆ భూమిని గతంలో అందులో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు పట్టాలిచ్చి పక్క గృహాలు నిర్మించాలని వినతి పత్రంలో స్పష్టం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ఇంటి స్థలాలు ఇచ్చే క్రమంలో మొదటి గా గతంలో గుడిసెలు వేసిన పేద ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తామని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారు ఉపేందర్, తొట్టె మల్లేశం, జంపాల రమేష్, జంపాల మురళి పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలలో సంతోషాల దీపావళి..

గాదేపాడు సర్పంచ్ రంజిత్ ప్రత్యేక చొరవ!

11 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి వేడుకలు..

ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



సింగరేణి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల కుటుంబాల్లో ఈ దీపావళి పండుగ ప్రత్యేక ఆనందాన్ని నింపింది. సింగరేణి మండలం గాదేపాడు గ్రామ పంచాయతీ పరిధిలో " నా సొంత ఇంట్లో ఈసారి దీపావళి జరుపుకోవాలి " కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్ల వద్ద దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని 11 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల ముందు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్‌తో కలిసి దీపాలు వెలిగించి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలతో మమేకమై వారి ఆనందాన్ని పంచుకున్నారు. సొంతింటి గడప వద్ద దీపాలు వెలిగించుకోవడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పేదల సొంతింటి కల నెరవేరుతోందని పేర్కొన్నారు. గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ సొంతింటి వద్ద దీపావళి జరుపుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో 422 వదిలివేసిన వాహనాల వేలం

యజమానులు ఆరు నెలల్లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలి

సైబరాబాద్ పోలీసుల ప్రకటన



సైబరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల, కంపెనీలకు చెందిన మొత్తం 422 వదిలివేసిన, యజమానులు క్లెయిమ్ చేయని వాహనాలను బౌరంపేటలో భద్రపరిచారు. ఈ వాహనాలను ఆన్‌లైన్ లేదా బహిరంగ ప్రజా వేలం ద్వారా విక్రయించాలని సైబరాబాద్ పోలీసులు నిర్ణయించారు. సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం-2004లోని సెక్షన్ 6(2), 7తో పాటు హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టంలోని సెక్షన్లు 39, 40, 41 ప్రకారం ఈ వేలం ప్రక్రియ చేపట్టనున్నారు. ఈ వాహనాలపై యాజమాన్య హక్కులు లేదా హైపోథెకేషన్ (తాకట్టు) హక్కులు ఉన్నవారు నోటిఫికేషన్ తేదీ నుంచి ఆరు నెలల్లోపు అవసరమైన ఆధారాలతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని తమ వాహనాలను క్లెయిమ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. నిర్దేశిత గడువులోగా ఎవరూ క్లెయిమ్ చేయకపోతే వాహనాలను ఆన్‌లైన్ లేదా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. వాహనాల వివరాల కోసం సైబరాబాద్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, ఎంటిఓ. ఎం. విజయానంద్‌ను 8712663357 నంబర్‌లో సంప్రదించవచ్చు. అలాగే సైబరాబాద్ పోలీసుల అధికారిక వెబ్‌సైట్ www.cyberabadpolice.gov.in లో వివరాలు అందుబాటులో ఉంటాయని పోలీసులు తెలిపారు.

కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు పట్టాలు వెంటనే మంజూరు చేయాలి

లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్

చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మూల ఆదివాసులుగా జీవిస్తున్న గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లోక్ రక్షక్ పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని మూల ఆదివాసీ గ్రామాలను లోక్ రక్షక్ పార్టీ నాయకత్వం సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా అడవినే జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్న మూల ఆదివాసుల సామాజిక గుర్తింపు, భూమి హక్కులు నేటికీ ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరమన్నారు. అర్హులైన మూల ఆదివాసులందరికీ తక్షణమే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి సాగులో ఉన్న ప్రతి అర్హమైన ఆదివాసీ కుటుంబానికి పోడు భూముల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఆదివాసులపై అటవీ అధికారులు చేస్తున్న దౌర్జన్యాలు, భౌతిక దాడులు, వేధింపులను నిలిపివేయడంతో పాటు అక్రమంగా నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూయేతర ఆదివాసీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, ఆదాయ ధ్రువీకరణ



పత్రాలు అందించాలని, గ్రామాల్లో నాణ్యమైన విద్య, వైద్యం, అంగన్‌వాడీ సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మూల ఆదివాసుల సమస్యలు రాజకీయ ఎజెండాగా మారినప్పుడే శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా మౌనం వీడి గొత్తి కోయల సామాజిక గుర్తింపు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాల సమస్యలపై తెలంగాణ శాసనసభలో గళమెత్తాలని కొండా చరణ్ విజ్ఞప్తి చేశారు. అటవీ అధికారుల వేధింపులు, అక్రమ కేసుల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ఆదివాసుల సమస్యల పరిష్కారానికి బాధ్యత వహించాలని అన్నారు. మూల ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం, భూమి హక్కులు, సామాజిక గుర్తింపు కోసం లోక్ రక్షక్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పార్టీ వ్యవస్థాపకులు కొండా చరణ్, పద్దం నంద స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్‌పీ అగ్ర నాయకులు కొండా ప్రమోద్, పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఎస్.కె. జహురుద్దీన్ భాష, ఆదివాసీ రక్షణ సంఘం నాయకులు జయరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం..

పత్రికలు, హోదాల పేరుతో జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించడం తగదు..

టీజేఎంయూ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జీ రామలక్ష్మణ్

చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి సంఘటిత పోరాటం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జి. రామలక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం చర్ల మండలంలోని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అక్రమ కేసులు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, ఇంటి స్థలాల సాధన కోసం టీజేఎంయూ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులందరూ యూనియన్‌లో సభ్యత్వాలు తీసుకొని ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి సభ్యుడికి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామల ప్రవీణ్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలు, హోదాలు, స్థాయిల పేరుతో జర్నలిస్టుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఉన్న



విభేదాలను కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార వర్గాలు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటూ ప్రజా సమస్యలపై నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత లోపించడం వల్ల వారి హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని, ఈ పరిస్థితులను అధిగమించాలంటే అందరూ ఒకే వేదికపైకి వచ్చి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. టీజేఎంయూ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ నాయకత్వంలో ఐదేళ్ల క్రితమే యూనియన్‌లో కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులంతా టీజేఎంయూలో చేరి యూనియన్ బలోపేతానికి సహకరించాలని కోరారు. చర్ల మండల జర్నలిస్టుల సమస్యలను జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని జి. రామలక్ష్మణ్‌ను కోరారు. అలాగే సారపాక, తాళ్లగొమ్ములో నిర్వహించనున్న టీజేఎంయూ రెండో మహాసభలో చర్ల మండల అధ్యక్ష పదవిని స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు కేటాయించి, సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జి. రామలక్ష్మణ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, వారి పిల్లలకు పాఠశాలల్లో ఉచిత విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ డిమాండ్ల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు టీజేఎంయూ సిద్ధంగా ఉందన్నారు. స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ సభ్యులకు యూనియన్ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్వేచ్ఛ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు టీ. రమణ, కోశాధికారి డీ. విష్ణు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక కర్షక ఐక్యతను బలోపేతం చేద్దాం.

నవంబర్ 15 బహిరంగ సభ.

కార్మిక వర్గం పాల్గొనాలి.

తుమ్మల వీరారెడ్డి, ఎండి సలీం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : అఖిలభారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభల సందర్భంగా నవంబర్ 15న జరుగు బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కార్మిక కర్షక మైత్రిని కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండి సలీం పిలుపునిచ్చారు.సోమవారం సిఐటియు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 15 బహిరంగ సభను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏఐకేఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను ప్రతీకటిస్తూ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు ఐక్య ఉద్యమాలలో కీలక భూమిక పోషిస్తున్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాయకత్వం వహించిన ఉద్యమాల పురిటి గడ్డ నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరుగుతున్నాయని వారు తెలిపారు ఈ మహాసభల ప్రారంభ రోజు నవంబర్ 15న ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో బహిరంగ సభ జరుగుతుందని ఆ బహిరంగ సభకు జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మహాసభల సందేశాన్ని గ్రామ గ్రామాలకు పాదయాత్రలు ప్రాంతాలకు తీసుకువెళ్లాలని వారు పేర్కొన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వలన దేశంలోని రైతులు



కార్మికులు వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. పండించిన పంటకు కనీస న్యాయమైన మద్దతు ధర లభించకపోవడం వలన రైతుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమెరికా తదిత సామ్రాజ్యవాద దేశాల ఒత్తిడికి తలకి చేసుకున్న స్వేచ్ఛ వారించే ఒప్పందాల వల్ల వ్యవసాయం కుదేలైందని అన్నారు కార్పొరేట్ కంపెనీ లాభాలు వారి ప్రయోజనాల కోసం కార్మిక సంస్కరణ పేరుతో పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చేస్తున్నారని ఆరోపించారు రైతాంగం కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు రెండు వేరువేరుగా కనిపించినప్పటికీ వాటి వెనుక ఉన్నది మాత్రం నయా ఉదారవాద ఆర్థిక విధానాలే వాటి దోపిడీ స్వభావం మాత్రం ఒకటే వాటిని ఎదుర్కొనేందుకు కార్మికులు రైతులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. హక్కులు కాపాడుకోవడానికి అయినా కార్మిక వర్గ ఐక్యతతో మరింత పోరాటాలు ఉధృతం చేయడానికి కోసం రైతు మహాసభలకు కార్మిక వర్గం తమ శక్తిని ప్రదర్శించాల్సిన బాధ్యత ఉందని అందుకే 15న జరిగే బహిరంగ సభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సైదా సయ్యద్ హశం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, నల్గొండ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, అద్దంకి నరసింహ, గంజి రాజేష్, అనురాధ, కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పిజెఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కలిపించండి...

ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లకు యోగాభ్యాసకుల వినతి...





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : పిజెఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ లకు యోగాభ్యాసకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. యోగ శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథంలు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత 12 సంవత్సరాలుగా పతాంజలి యోగ ప్రోటోకాల్ తో పిజెఆర్ స్టేడియంలో ప్రతిరోజు ఉచిత యోగా తరగతి కొనసాగుతుందని తెలిపారు. ప్రతి నెల జిహెచ్ఎంసి/సిఎంసీకి అభ్యాసకులందరూ విధిగా అద్దె చెల్లిస్తున్నామని అన్నారు. అయితే అందుకు తగిన సౌకర్యాలు లేవని ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాను. కావున యోగా ప్రాంగణానికి పై కప్పు నిర్మించాలని, పాములు రాకుండా రక్షణగా చుట్టూ 3 ఫీట్ల ప్రహరీ నిర్మించాలని, అదేవిధంగా యోగా మ్యాట్లు, సౌండ్ సిస్టం, ఇతరత్రా విలువైన పరికరాలను భద్రపరుచుకోవడానికి రెండు గదులను సైతం నిర్మించి ఇవ్వాలని, షెడ్డు చుట్టూ ఎండ వెలుతురు గాలి ప్రసరించేలా జాలి(మెష్) ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరారు. స్టేడియంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ 11వ తేదీన జోనల్ కమిషనర్ తో సహా సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియం సందర్శిస్తానని, యోగ అభ్యాసకుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల, రేవతి, రమ్య, లీలావతి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం .

గ్రీవెన్స్ డేలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. : జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి వచ్చిన 22 మంది బాధితులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా ఎస్పీ కి అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టపరంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసం, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

నవంబర్ 14న పెద్ద గడియారం సెంటర్‌లో జరిగే అగ్రి ఎక్స్‌పో

-- కల్చరల్ ఫెస్ట్‌లో వేలాదిగా పాల్గొనండి

మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలో అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, నవంబర్ 14న పెద్ద గడియారం సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే అగ్రి ఎక్స్‌పో, కల్చరల్ ఫెస్ట్‌లో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. పెద్ద గడియారం సెంటర్‌లో కల్చరల్ ఫెస్ట్ నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న వేదికలను వారు పరిశీలించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, అనేక రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఘనత అఖిల భారత రైతు సంఘానికి ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దున్నేవాడికే భూమి అనే నినాదంతో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజల విముక్తికి బాటలు వేసిన ఘనత రైతాంగ ఉద్యమానిదని తెలిపారు.రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 14న నిర్వహించే అగ్రి ఎక్స్‌పో, కల్చరల్ ఫెస్ట్‌లో అనేక ఆకర్షణీయమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటలు, పాటలు, కళారూపాలు, పల్లె సుద్దులు, భజనలు, కోలాటాలు, వేషధారణలు, తెలంగాణ సాయుధ పోరాట నాటకాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే ఈ సాంస్కృతిక సంబరాల్లో రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతాంగ ఉద్యమ స్ఫూర్తిని చాటాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, నలపరాజు సైదులు, అవుట రవీందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేటగాళ్ల నిర్వాకం: కరెంట్ తీగలకు బలైన రెండు గేదెలు

వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల డిమాండ్





లోకల్ గైడ్, కాటారం, : కాటారం మండలం దామరకుంట గ్రామంలో వేటగాళ్ల నిర్వాకానికి రెండు నిండు ప్రాణాలు బలయ్యాయి. పొలాల దగ్గర జంతువుల వేట కోసం అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గేదెలు మొగిలి లచ్చయ్య, తోట జగన్మోహన్ లకు సంబంధించినవి. గేదెలు అటువైపు వెళ్లే క్రమంలో విద్యుత్ తీగలు తగిలి కరెంట్ షాక్ కు గురై విలవిల్లాడుతూ మృతి చెందాయి. రెండు గేదెలు చనిపోవడంతో రెండు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇది కేవలం ప్రమాదం కాదు, వేటగాళ్ల నిర్లక్ష్యంతో జరిగిన ఘటన అని బాధితులు ఆరోపిస్తున్నారు. పొలాల దగ్గర ప్రాణాంతకమైన కరెంట్ తీగలు వేసి మనుషుల ప్రాణాలతో కూడా చెలగాటం ఆడుతున్నారని మండిపడుతున్నారు. ఈ ఘటన సమగ్ర విచారణ జరిపి వేటగాళ్లపై తగు చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని బాధితులు డిమాండ్ చేశారు,

మెగా రైతు మేళాకు ఆమనగల్లు నుంచి 250 మంది రైతులు తరలింపు

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి





లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 9 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, సహకార శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న మెగా రైతు మేళా -- ఆగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో--2026 కార్యక్రమానికి ఆమనగల్లు మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివెళ్లారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, ఆమనగల్లు మండలం నుంచి సుమారు 250 మంది ఐకేపీ సభ్యులు, రైతులు ఈ మేళాలో పాల్గొన్నారు. ఈ మెగా రైతు మేళాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ యాంత్రీకరణ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంచుకున్నప్పుడే రైతులు అధిక దిగుబడులు సాధించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోగలరని తెలిపారు. నూతన వ్యవసాయ యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వినియోగం, ఆధునిక సాగు విధానాలపై మేళాలో అందిస్తున్న సమాచారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక వ్యవసాయ విధానాలను చేరువ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకురాలు శోభారాణి, ఎంపీడీవో జయరాం, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏపీఎం నీరజ, వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత, మీనాక్షి, ప్రభావతి, భూదేవి, మండల ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లాకు 'దొడ్డి కొమరయ్య' పేరు పెట్టాలి: కొట్టముల శ్రీశైలం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 9(లోకల్ గైడ్) : రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనివార్యమైతే, ఆ స్థానంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొట్టముల శ్రీశైలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు...ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా పేరు మార్పుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన దొడ్డి కొమరయ్య పేరును పరిశీలించాలన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుని పేరు పెట్టడం వల్ల బడుగు వర్గాలకు సముచిత గౌరవం దక్కడంతో పాటు సమాజంలో సమానత్వ విలువలు బలపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని శ్రీశైలం కోరారు.

వచ్చేవారం నాటికి పెండింగ్లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులలో 75% ఫిర్యాదులను పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. : వచ్చేవారం నాటికి పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులలో 75 శాతం ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు .ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్షించారు.ఇప్పటివరకు జిల్లాలో ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు 301 పెండింగ్ లో ఉన్నాయని, వీటిలో వచ్చే వారం నాటికి 200 లు పరిష్కరించాలని, తదుపరి వచ్చే వారానికి మరో 100 పరిష్కరించేలా జిల్లా అధికారులందరూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 30 రోజులకు మించి 149 ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లా అధికారులు సంబంధిత సెక్షన్ల సూపరింటెండెంట్ లతో ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేకంగా సమీక్షించి వాటిని పరిష్కరించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గతంలో నిర్దేశించినట్లే మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని, ఈ నెలలో టాయిలెట్లు, భోజనం నాణ్యత, హాస్టల్ వాతావరణం పై దృష్టి సారించాలని చెప్పారు.పాఠశాల విద్యార్థులందరికీ ఈనెలాఖరులోగా ఆధార్ కార్డుల జారీ కార్యక్రమం పూర్తి చేయాలని, అలాగే మధ్యలో బడి మానేసిన పిల్లలందరిని తిరిగి పాఠశాలల్లో చేర్పించే పనిని పూర్తి చేయాలన్నారు. ఎల్ నినో ను దృష్టిలో ఉంచుకొని తాగునీటికి ఇబ్బందులు లేకుండా పైపులైన్లు, చిన్న ,చిన్న మరమ్మతుల నిర్వహణ చేపట్టాలని, ప్రజలకు తాగునీటి ప్రాధాన్యత, వాన నీటి సంరక్షణ పై అవగాహన కల్పించాలని చెప్పారు.వి బి జి రాంజీ కింద మంజూరు చేసిన పనులన్నింటినీ గ్రౌండ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన చేయూత పెన్షన్ల లో భాగంగా నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితులలో అనర్హులకు పెన్షన్లు ఇవ్వరాదని అన్నారు.ఈనెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ జిల్లా సందర్శన సందర్భంగా జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించి షెడ్యూల్ తెగల వారికి అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు.ప్రతినెలా 5లోగా ఆ నెలలో జిల్లా అధికారులు చేసే పర్యటనల డైరీ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలకు స్పందించి వెంటనే వివరణ సమర్పించాలని, అలాగే తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి గైరహాజరైన అధికారులకు షోకాజ్ నోటీసు జారీ చేయాల్సిందిగా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ ను ఆదేశించారు.కాగా ఈ సోమవారం మొత్తం (85) మంది ఫిర్యాదుదారులు వారి దరఖాస్తులను సమర్పించగా, రెవిన్యూ శాఖకు(39),ఇతర శాఖలకు (46) ఫిర్యాదులు వచ్చాయి.శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రభుత్వ భూమిపై మళ్లీ 'గురునానక్' కన్ను!

ఖానాపూర్ సర్వే నం. 80లో యథేచ్ఛగా నిర్మాణ పనులు అధికారుల కూల్చివేతలను బేఖాతరు చేస్తూ సెలవు రోజుల్లో దందాలి రూ. 50 కోట్ల విలువైన 5 ఎకరాల మిగులు భూమికి రక్షణేది? తక్షణమే సమగ్ర సర్వే చేసి ఫెన్సింగ్ వేయాలని స్థానికుల డిమాండ్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 9 (లోకల్ గైడ్): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూముల ఆక్రమణల పర్వం మళ్లీ మొదలైంది. ఖానాపూర్ గ్రామం సర్వే నంబర్ 80లో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ మిగులు భూమిలో గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం తిరిగి నిర్మాణ పనులను ముమ్మరం చేసిందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి.

కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు!

ఈ ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిపై మూడు నెలల క్రితమే గురునానక్ యాజమాన్యం ఆక్రమణ యత్నాలు చేపట్టింది. దీనిపై కథనాలు వెలువడటం, స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగి అప్పట్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. అయితే ఆ చర్యలు కేవలం కంటితుడుపుగానే మిగిలాయన్న విమర్శలు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని, ముఖ్యంగా ప్రభుత్వ సెలవు రోజుల్లో అధికారులెవరూ రారని నిర్ధారించుకుని రాత్రికి రాత్రే పనులు చక్కబెడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

రూ. 50 కోట్ల ఆస్తికి భద్రత కరువు

ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సర్వే నంబర్ 80లోని ఐదు ఎకరాల భూమి విలువ సుమారు రూ. 50 కోట్ల పైమాటే ఉంటుందని అంచనా. ఇంతటి విలువైన ప్రజాధనాన్ని కాపాడాల్సిన సంబంధిత శాఖల అధికారులు మౌనం వహించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకసారి అక్రమమని తేల్చి కూల్చివేసిన స్థలంలోనే మళ్లీ పనులు ఎలా సాగుతున్నాయో స్పష్టత ఇవ్వాలని ప్రజలు నిలదీస్తున్నారు.

సమగ్ర సర్వే జరిపి రక్షణ కల్పించాలి

కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు కూల్చివేతలు జరిపి చేతులు దులుపుకోవడం కాకుండా, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి సరిహద్దు సర్వే నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భూమి చుట్టూ పక్కాగా ఫెన్సింగ్ వేసి, 'ఇది ప్రభుత్వ ఆస్తి' అంటూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రూల్స్ అతిక్రమించి ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ రూ. 50 కోట్ల భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వీధి కుక్కల దాడి.. తొమ్మిది మేక పిల్లలు బలి.

- బంట్వారం మండల కేంద్రంలో ఘటన.

- కాపరి కుటుంబానికి తీరని నష్టం.. ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు



లోకల్ గైడ్/బంట్వారం : వీధి కుక్కల దాడితో ఓ పేద మేకల కాపరి కుటుంబానికి తీరని నష్టం వాటిల్లింది. బంట్వారం మండల కేంద్రానికి చెందిన బండమీది రాజు తండ్రి పెంటప్ప మేకల పెంపకాన్ని వృత్తిగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వీధి కుక్కలు మేకల మందపై దాడి చేయడంతో తొమ్మిది మేక పిల్లలు మృత్యువాత పడ్డాయి. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబానికి ఈ ఘటన తీవ్ర ఆవేదనను మిగిల్చింది. ఒకేసారి తొమ్మిది మేక పిల్లలను కోల్పోవడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు. సంబంధిత అధికారులు ఘటనపై విచారణ జరిపి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించాలని బాధిత కుటుంబం కోరుతోంది. మరోవైపు గ్రామంలో వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అంబరాన్ని తాకేలా విజ్జన్న పుట్టినరోజు వేడుకలు..

రక్తదానం చేపట్టిన అభిమానులు, కార్యకర్తలు

గజమాలలు శాలువాలు బోకె లతో అట్టహాసంగా సన్మానాలు

కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు





పెద్దపల్లి జిల్లా నవంబర్ 09 (లోకల్ గైడ్) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ విజయరమణ రావు పుట్టిన రోజును పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనుకుల సింగిల్ విండో చైర్మన్ చిలుక సతీష్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద భారీ ఎత్తున వేడుకలను చేపట్టారు. చౌరస్తాలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భారీ కేక్ గజ మాలల డీజే సౌండ్ మధ్య విజ్జన్న గీతాలతో ఏర్పాట్లని చేపట్టారు. వేడుకలకు హాజరైన విప్ కు ఘన స్వాగతం పలికిన అనంతరం గజమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి 200 మందికి పైగా రక్తదానం చేసిన వారందరిని అభినందించి వారితో కరాచలనం చేపట్టారు.రక్తదాన శిబిరంలో పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు హాజరై రక్తదానం చేపట్టారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గజమాలతో ప్రభుత్వ విప్ విజయరమణ రావుని సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేయగా జన్మదిన శు భాకాంక్షలు పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, కల్లేపల్లి జానీ, భాస్కర్ రెడ్డి, మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రావు,పట్టణ అధ్యక్షులు దన్నాయక దామోదర్ రావు, సాయిరీ మహేందర్, ముత్యాల రవీందర్,పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, కందుకూరి ప్రకాష్ రావు, మండలంలోని సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కటింగ్‌తో కాదు.. సేవా కార్యక్రమంతో జన్మదిన వేడుకలు!

అదేర్ల వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.. యువతకు ఆదర్శంగా నిలిచిన స్నేహితుల బృందం



కారేపల్లి, నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్) : జన్మదినం అంటే కేక్ కట్ చేసుకోవడం, స్నేహితులతో వేడుకలు జరుపుకోవడం మాత్రమే కాదు.. నలుగురికి సాయం చేస్తూ, ఆపదలో ఉన్నవారి ముఖాల్లో చిరునవ్వులు నింపినప్పుడే ఆ వేడుకకు నిజమైన అర్థం ఉంటుందని అదేర్ల వినయ్ కుమార్ జన్మదిన వేడుకలు చాటిచెప్పాయి. అదేర్ల వినయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన స్నేహితులు, యువకులు కలిసి ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సాధారణంగా జన్మదిన వేడుకలను వ్యక్తిగత ఆనందానికి పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలనే మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పలువురి ప్రశంసలు అందుకుంది. మన సంతోషంలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారితో పంచుకున్నప్పుడే ఆ ఆనందం రెట్టింపవుతుందని ఈ యువకులు తమ చేతల ద్వారా నిరూపించారు. పుట్టినరోజున మనం పొందే బహుమతులకంటే.. మన వల్ల మరొకరి ముఖంలో కనిపించే చిరునవ్వే గొప్ప బహుమతి. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకోవడం కంటే, నలుగురికి మేలు చేసే సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులను ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకుంటే సమాజంలో మానవత్వం, సేవాభావం మరింత పెరుగుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆదేర్ల వినయ్ కుమార్‌కు స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

నారాయణపురంలో ఎస్‌బీఐ ఆర్థిక సేవలపై విస్తృత అవగాహన సదస్సు






లోకల్ గైడ్ : అశ్వారావుపేట : గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ పూర్తిస్థాయిలో బ్యాంకింగ్, బీమా సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక సేవల సంపూర్ణ ప్రచార కార్యక్రమం ప్రతి పౌరుడికి ఆర్థిక సేవలు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి మడకం కుమారి ఆంధ్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల శీను, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఎస్‌బీఐ ప్రతినిధులు హాజరైన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, తదితర పథకాల విశిష్టతను, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను కూలంకషంగా వివరించారు. ముఖ్యంగా బ్యాంక్ ఖాతాలకు రీ-కేవైసీ, సి-కేవైసీ, అప్‌డేట్ చేసుకోవడం, నామినీ పేర్ల సవరణ ఆవశ్యకతను తెలియజేశారు. అనుకోని విపత్తులు, అత్యవసర వైద్య ఖర్చుల నుంచి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడంలో హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ?సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య మాట్లాడుతూ, అక్టోబర్ 21 నుండి డిసెంబర్ 31 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక ప్రచార అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక భద్రతను పెంపొందించుకోవాలని కోరారు. ?ఈ సదస్సులో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, బీమా పాలసీదారులు, గ్రామ లబ్ధిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

కార్గో రోడ్డు అంధకారమయం



మహేశ్వరం: జల్‌పల్లి సర్కిల్: (లోకల్ గైడ్ న్యూస్) : అంధకారంలో మామిడి పల్లి వివేకానంద చౌరస్తా నుంచి జల్ పల్లి రహదారి. జల్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులో విధి దీపాలు వెలగటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, డెసి ధాబా నుంచి జల్ పల్లి కమాన్ వరకు, మామిడి పల్లి వివేకానంద చౌరస్తా నుంచి శ్రీరామ్ కాలనీ చౌరస్తా వరకు పి సెవెన్ రోడ్డు లో విధి దీపాలు వెలగడం లేదు, ఈ రెండు రహదారులో ప్రతి రోజూ వేలాది వాహనాలు రాత్రి సమయంలో రాకపోకలు సాగిస్తున్నాయి, కొంతమంది యువకులు పాత బస్తి నుంచి వచ్చే యువకులు బైక్ రెసింగ్ చేయడం వల్ల రాత్రి సమయంలో అటుగా వెళ్లే వాహన దారులు భయ పడుతున్నారు, జి హెచ్ ఎంసీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని రాత్రి సమయంలో రెండు రహదారులు పరిశీలించి విధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, పహాడిషరీఫ్ పోలీసులు, పి సెవెన్ రోడ్డు పై బైక్ రెసింగ్, మరియు గుర్రాలు, టాంగళ, రెసులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, జల్ పల్లి, మామిడి పల్లి, శ్రీరామ్ కాలనీ, ప్రజలు వాహనదారులు కోరుతున్నారు. ఈ రోడ్డు పై వాహన ప్రమాదాలు సర్వసాధారణంగా పరిణమించాయి. ఈ చీకటిని ఆసరాగా చేసుకొని మత్తు విక్రయాలు , వాటిని సేవించేవారు తరచూ ఇక్కడ కనిపిస్తున్నారని వాహనదారులు చెబుతున్నారు. దీనికి వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అటు జి హెచ్ ఎం సి అధికారులు స్పందించాలని కోరుకుంటున్నారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక

పెద్ద గుండ్ల తండా పంచాయతీ పరిధిలో ఐదుగురికి అవకాశం





మిడ్జిల్ నవంబర్ 9 (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సోమవారం పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించారు. ఈ పరిశీలనలో మరలబావి తండాకు చెందిన ఆంగోత్ సీత, వత్యావత్ రజిత, పెద్ద గుండ్ల తండాకు చెందిన కేతావత్ సంధ్య, కేతావత్ గోరి, కేతావత్ చిన్న లక్ష్మిలను లబ్ధిదారులుగా ఎంపిక చేశారు.ఈ ఎంపిక ప్రక్రియను స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ ఏవో సిద్ధార్థ, పంచాయతీ కార్యదర్శి శైలజ పర్యవేక్షించారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరుతుండటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ ఉపసర్పంచ్ శ్రీను నాయక్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

నల్గొండలో ఘనంగా ఉర్దూ దినోత్సవ వేడుకలు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : ప్రముఖ కవి, తత్వవేత్త సర్ డాక్టర్ అల్లామా ఇక్బాల్ 149వ జయంతిని పురస్కరించుకుని ఉర్దూ దినోత్సవ వేడుకలను సోమవారం నల్గొండలో ఘనంగా నిర్వహించారు.ఫలాహ్-ఎ-మిల్లత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రకాశం బజార్‌లోని ఇక్బాల్ మీనార్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అల్లామా ఇక్బాల్ చిత్రపటానికి నివాళులర్పించి, ఉర్దూ భాషా అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఉర్దూ భాష ప్రాముఖ్యత, సాహిత్య విలువలు, సాంస్కృతిక వారసత్వంపై వక్తలు ప్రసంగించారు. కార్యక్రమానికి డా. ఎ.ఎ. ఖాన్ అధ్యక్షత వహించగా, సంస్థ ప్రతినిధులు, ఉర్దూ భాషాభిమానులు, కవులు, రచయితలు, విద్యావేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉర్దూ భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

సర్పంచ్, ఉపసర్పంచ్ చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

పెద్ద గుండ్ల తండాలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.. గ్రామస్థుల హర్షం





మిడ్జిల్ నవంబర్ 9 (లోకల్ గైడ్): పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని మార్ల బాయితాండ లో ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో గ్రామమంతా షార్ట్ సర్క్యూట్ సమస్య ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీను నాయక్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు.మిడ్జిల్ మండల విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ గౌడ్‌కు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన విద్యుత్ అధికారులు తండాకు చేరుకుని పరిస్థితిని పరిశీలించి యుద్ధప్రాతిపదికన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారమైంది.గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేసిన సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ శ్రీను నాయక్‌లను తండా ప్రజలు అభినందించారు. అలాగే సమస్య పరిష్కారానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తిరుపతి నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, వైశ్య నాయక్, అరుణ్ నాయక్, గోవింద నాయక్, చందు నాయక్, శ్రీను నాయక్, భీమ్లా నాయక్, మున్యా నాయక్, భాస్కర్ నాయక్, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ నగర్ నివాసి నిరుపేద కొండా మల్లేష్ లక్ష్మి కనిష్ట పుత్రిక అనూష వివాహం శ్రీకాంత్ తో 15నఆదివారం 9:58 నిమిషాలకు వివాహ మహోత్సవం జరుగును నిరుపేదలైన వీరికి తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5016 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేసారు.నిరుపేదలైన పేదింటి పెళ్లికూతురుకు సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,రాజం,బలయ్య,గెల్లి జయరాం యాదవ్,భీమిలి కనకయ్య గౌడ్,సురేష్ బాబు,మహమ్మద్ సర్వర్,శ్రీనివాస్,వెంకట రాజం,సత్తయ్య,తిప్పారపు రాజయ్య,సుగుణాకర్,రాజు,కొంక మల్లేష్ కుటుంబ సభ్యులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు

కొడంగల్ ప్రగతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త బాటలు:

రూ.9,053 కోట్లతో అభివృద్ధి పనుల పండుగ!

లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రైతు బహిరంగ సభకు పోటెత్తిన జనం

ఒకే వేదికపై రూ.9,053.48 కోట్ల వ్యయంతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రవాణా, విద్య, వ్యవసాయం, పారిశ్రామిక రంగానికి పెద్దపీట



కొడంగల్ వికారాబాద్ జిల్లా మీరు ప్రతినిధి లగచర్ల (నవంబర్ 9) : కొడంగల్ నియోజకవర్గ సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో విప్లవాత్మక శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో నిర్వహించిన భారీ రైతు బహిరంగ సభలో ఒకే వేదికపై 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు శిలాఫలకాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కొడంగల్‌లోని తన నివాసం నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి, పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం నుంచి సభా ప్రాంగణం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. శంకుస్థాపన చేసిన ప్రధాన మౌలిక సదుపాయాలు ఉ రహదారులు: రేడియల్ రోడ్డు--2: కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ.5,060 కోట్లతో నిర్మాణం . బీటీ రహదారులు: ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.1,410 కోట్లతో 223 కొత్త మరియు అసంపూర్తి రహదారుల పనులు. ఇతర రహదారులు: రూ.59.30 కోట్లతో విభిన్న కనెక్టివిటీ రహదారుల నిర్మాణం. సాగునీరు, విద్ వ్యవసాయ రంగం:సాగునీటి ప్రాజెక్ట్: రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్‌ఐఎస్ రెండో దశ పనులు. వ్యవసాయ కళాశాల: కొడంగల్‌లో రూ.123 కోట్లతో అగ్రికల్చర్ కాలేజీ నిర్మాణం. పాఠశాల విద్య: రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం.రవాణా, నైపుణ్యాభివృద్ధి ఉ ఉపాధి:ఆధునిక బస్ స్టాండ్లు: కొడంగల్, కోస్గి, మద్దూరులో రూ.41.83 కోట్లతో నూతన బస్ స్టాండ్ల నిర్మాణం. స్కిల్ సెంటర్ మద్దూరులో రూ.20 కోట్లతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. డివిజనల్ కార్యాలయాలు: రూ.20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం.పారిశ్రామికాభివృద్ధి: రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ మరియు హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.10 కోట్లతో టూరిజం హోటల్ నిర్మాణం. ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధి:తిమ్మారెడ్డిపల్లి గురులోక మసంద్ ప్రభు మందిరానికి రూ.4.45 కోట్లు.కొడంగల్ నిరంజన్ మఠం అభివృద్ధికి రూ.5.10 కోట్లు కేటాయింపు.హాజరైన ప్రముఖులు:ఈ గ్రాండ్ ఈవెంట్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్‌లతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కొడంగల్ పరిసర ప్రాంతాలు మౌలిక వసతులు, విద్యా వికాసం మరియు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో నూతన శిఖరాలకు చేరుకుంటాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

అర్జీ ఇచ్చి నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ మహేందర్ గారికి ప్రజావాణి కార్యక్రమం లో (2వ) దరఖాస్తు ఇచ్చిన ఎఐజూఅబ పార్టీ నాయకులు మంచిర్యాల జిల్లా కలెక్టర్ గారు బస్తీ ప్రజలకు న్యాయం చేయాలి 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఎంసిపిఐ యు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితం అయిందని,గత ప్రజావాణిలో ఆగష్ట 8-2026 నాడు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైను ఇవ్వాలని దరఖాస్తు పెడితే ఇంతవరకు స్పందించకపోవడం చాలా బాధాకరం లిణవీచీజూ24082600139 నెంబర్ గల దరఖాస్తును సంబంధిత అధికారులు కనీసం దరఖాస్తును పరిశీలించలేదు, ఎటువంటి చర్యలు తీసుకోలేదు, అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ, ఎన్నిసార్లు తిరిగినా కూడా నిర్లక్ష్యపు సమాధానలే వస్తున్నాయే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన అంటుంది కానీ క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులే ఈ గతి పడుతుంటే ఇక సామాన్యుడికి న్యాయం ఎక్కడ జరుగుతుందన్నారు కావున మా దరఖాస్తు పై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని నిర్లక్ష్యంతో వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మా యొక్క వార్డు సమస్యను పరిగతిన పరిష్కరించి 28వ వార్డు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల మిషన్ భగీరథ పైపులైను ఎవరెవరికి రాలేదో 28వ వార్డు ప్రజలందరూ నీ కలుపుకొని మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తొగరి రాహుల్ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ,దొమ్మటి అర్జున్ లు 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డిడి తీశామని,2022లో ప్రభుత్వం అమలు చేసిన జిఓ59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని,మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63విస్తరణలో తన భూమి,గదులు పోతున్నాయని,పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని,లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని,జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని,తాండూరు మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని,తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని,కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణి కార్యక్రమంలో18దరఖాస్తు వచ్చాయని,ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం మొదటి సోమవారం పూజలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల బుగ్గ రాజరాజేశ్వరి దేవాలయం వద్ద కార్తీక మాసం సందడి మొదలైంది.కార్తీక మాసం మొదటి సోమవారం రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి,బుగ్గదేవాలయం కోనేటిలో దీపాలు వదిలి వాయనాలు ఇచ్చుకుని మహిళా భక్తులు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమూరాజుల శ్రీదేవి,ఆలయ కమిటి మాజీ చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి,మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప,ఈఓ వేణుగోపాల్ గుప్తా,అర్చకులు సతీష్ శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మెగా రైతు మేళాకు తరలిన మిడ్జిల్ మండల నాయకులు

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు, రైతులు



మిడ్జిల్ నవంబర్ 9(లోకల్ గైడ్): కొడంగల్‌లో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో మిడ్జిల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి సోమవారం నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వాహనాల్లో కొడంగల్‌కు తరలివెళ్లారు.మెగా రైతు మేళా కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించనుండటంతో మండలంలోని రైతులు, కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నరేందర్ రెడ్డి మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్ రాజు నాయక్ శ్రీశైలం యాదవ్ శ్రీను నాయక్ ఆజాం ఉస్మాన్ రామ్ గౌడ్ ఎండి జహంగీర్ లతోపాటు రైతులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో బయలుదేరారు

బాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు.

శివ పల్లిలో అంబరాన్ని అంటిన సంబరాలు.

పండుగ వాతావరణాన్ని తలపించిన జన్మదిన వేడుకలు.

యువత కేరింతలతో జోష్. అర్ధరాత్రి విజ్ఞన్నకు జన్మదిన శుభాకాంక్షలు.





పెద్దపల్లి జిల్లా నవంబర్09(లోకల్ గైడ్) : తనకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి,కౌన్సిలర్ గా చేసిన మా అన్న ప్రభుత్వ విప్ కు విన్నూతన రీతిలో ప్రభుత్వ విప్ విజయ రమణారావు నివాసం ముందు అభిమానులు యువత, పార్టీ శ్రేణుల మధ్య ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేసి, రాత్రి 12 గంటలకు విజ్ఞన్నకు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గురుతర బాధ్యతను నిర్వర్తించారు. అభిమానులు పార్టీ శ్రేణులు యువత మధ్య కోలాహలంగా, అట్టహాసంతో కేరింతలు వేస్తూ, అభిమాన నాయకునికి నెత్తికి కిరీటం ధరించి, చేతికి ఖడ్గం అందించి, అతి భారీ కేకును కట్ చేయించారు. ఉత్సాహ భరితంగా జరిగిన ఈ కార్యక్రమం దాదాపు గంటసేపు జరిగింది. ఎప్పుడు ఎక్కడ లేని విధంగా విజ్ఞన్న జన్మదిన వేడుకలను తన నివాసం ముందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, యువ నేత గోదల సునీల్ రెడ్డి మాట్లాడుతూ మా అభిమాన విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిత్యం ప్రజా సేవలో తనదైన శైలిలో దూసుకుపోతూ, ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రజాసేవ చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అలాంటి మంచి మనసున్న విజ్ఞన్న జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రానున్న రోజులలో విజ్ఞి అన్న మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజాసేవలో ఓటమెరుగని నాయకునిగా ఉండాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని భాకం సాయికిరణ్ యాదవ్, గోదల సునీల్ రెడ్డి కొనియాడారు. రెండుసార్లు ఓటమి పాలు అయినా కానీ, ఏమాత్రం వెనుకడుగు వేయక, ప్రజాక్షేత్రంలో నిలిచిన ఏకైక గొప్ప వ్యక్తి విజయ రమణారావు అని తెలిపారు. రానున్న రోజులలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా తిరిగి భారీ మెజార్టీతో గెలుపొంది మంత్రి పదవి వరిస్తుందని వారు తమ ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ జన్మదిన సంబరాల్లో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర యువ నేత దుగ్యాల సంతోష్ రావు తో పాటు పార్టీ శ్రేణులు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెడ్డి

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి
జిల్లా పోలీస్ యంత్రాంగం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (లోకల్ గైడ్): జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక సామాజిక దుష్పరిణామాలను వివరించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, తమ భవిష్యత్తును బంగారు బాటలో నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మత్తు పదార్థాల నియంత్రణకు కృషి చేస్తోంది.

అనిల్ ధాబా లో అక్రమ మద్యం పట్టివేత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 9 (లోకల్ గైడ్) : వి శ్రీనివాస్ హెచ్ సి పెట్రోల్ మొబైల్ వన్ విధులు నిర్వహిస్తుండగా మండల పరిధిలో నీ రెడ్డి బావి గ్రామం జాతీయ రహదారి 65 పక్కన ఉన్న అనిల్ ధాబా లో అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆరు బడ్ వైజర్ బీర్లు స్వాధీనం చేసుకున్నారు అక్రమ మద్యం విక్రయిస్తున్న ధాబా నిర్వాహకుడు కన్నయ్య కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ సతీష్ రెడ్డి తెలిపారు.

ప్రజా భద్రతకు పెద్దపీట.. కారేపల్లి ఎస్ఐగా రమేష్ బాధ్యతలు
శాంతిభద్రతల పరిరక్షణే ప్రథమ ప్రాధాన్యం.. ప్రజలకు అందుబాటులో ఉంటా



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): ఖమ్మం జిల్లా కారేపల్లి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా వి. రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కారేపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించిన బైరు గోపి ఖమ్మం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో ఖమ్మం టూ టౌన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్ కారేపల్లికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని కోరారు. ప్రజల సహకారంతో కారేపల్లి మండలంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తానని నూతన ఎస్ఐ పేర్కొన్నారు.

డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ ఘాటు వ్యాఖ్యలు..
బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ పాలనపై మాట్లాడే హక్కు లేదు!
ఉర్దూ పాఠశాల మూతపడింది బిఆర్ఎస్ హయాంలోనే.. వాస్తవాలు తెలుసుకొని విమర్శించాలి



కారేపల్లి, నవంబర్ 9 (లోకల్ గైడ్ న్యూస్): బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ ఘాటుగా విమర్శించారు. సింగరేణి మండల రాజకీయాలపై కనీస అవగాహన లేకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఉర్దూ పాఠశాల బీఆర్ఎస్ పాలనలోనే మూతపడిందని, అప్పట్లో అధికారంలో ఉన్న నాయకులు పాఠశాల గురించి, విద్యార్థుల భవిష్యత్తు గురించి పట్టించుకోకుండా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేయడం హాస్యాస్పదమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి కూడు, గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భద్రు నాయక్ పేర్కొన్నారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ ఆహార భద్రత కల్పిస్తున్నామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు. విద్యారంగంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. విద్యార్థులకు రాగిజావ, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యాబోధనతో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, బ్యాగ్, బెల్టు, బూట్లు అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని వివరించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ముస్లిం మైనార్టీల సమస్యలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు వారి పట్ల మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ముస్లిం మైనార్టీలకు ఎవరు న్యాయం చేశారు, ఎవరు అన్యాయం చేశారో ప్రజలకు తెలుసని, రాజకీయ విమర్శలు చేసే ముందు గత పాలనలో జరిగిన వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్ సూచించారు.

శత వసంతంలోకి ఎల్‌కే అద్వానీ..
పుట్టినరోజు వేళ భావోద్వేగానికి గురైన ప్రధాని మోదీ.!



భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు, భారతరత్న, మాజీ ఉప ప్రధానమంత్రి లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు. అద్వానీ ఈరోజు 100వ ఏట అడుగుపెడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ జనతా పార్టీ కురువృద్ధుడు, భారతరత్న, మాజీ ఉప ప్రధానమంత్రి లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు. అద్వానీ ఈరోజు 100వ ఏట అడుగుపెడుతున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నవంబర్ 8, 1927న జన్మించిన అద్వానీ ఆదివారం 99 ఏళ్ల పూర్తి చేసుకుని జీవితంలో 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనతో తనకున్న అనుబంధాన్ని, అద్వానీ రాజకీయ ప్రస్థానాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రధాని మోదీ ప్రత్యేక వ్యాసం రాశారు.

అద్వానీతో అనుబంధం.. మోదీ భావోద్వేగం!

సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో తన సందేశాన్ని పంచుకున్న మోదీ.. నవంబర్ 8 తనకు ఎంతో ప్రత్యేకమైన రోజని పేర్కొన్నారు. అద్వానీజీ ఆప్యాయత, సాన్నిహిత్యం, మార్గదర్శకత్వం పొందడం తన అదృష్టమని తెలిపారు. ఆయనతో గడిపిన అనేక సందర్భాలు, జ్ఞాపకాలు తన మనసులో మెదులుతున్నాయని భావోద్వేగానికి గురయ్యారు. 1927 నవంబర్ 8న కరాచీలో జన్మించిన అద్వానీ.. దేశ విభజన సమయంలో 1947లో సింధ్‌ను విడిచిపెట్టి భారత్‌కు వచ్చారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ జీవితాన్ని మళ్లీ మొదటి నుంచి నిర్మించుకున్నారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. జనసంఘ్‌ను బలోపేతం చేయడం, ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించడం ఆయన రాజకీయ జీవితంలో గొప్ప మైలురాళ్లని కొనియాడారు.

అద్వానీ, వాజ్‌పేయీల స్నేహం ప్రత్యేకం..!

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీతో అద్వానీకి ఉన్న అనుబంధాన్ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాల పాటు ఇద్దరు అగ్రనేతలు పరస్పర పోటీ లేకుండా ఒకరికొకరు సహకరించుకుంటూ పనిచేయడం భారత రాజకీయాల్లో అరుదైన విషయమని అన్నారు. వీరిద్దరూ కలిసి దేశ రాజకీయాల గమనాన్ని మార్చారని పేర్కొన్నారు. అద్వానీలో రెండు ప్రత్యేక లక్షణాలు తనను ఎప్పుడూ ఆకట్టుకున్నాయని మోదీ తెలిపారు. మొదటిది ఆయన ప్రసంగాలు, రచనల్లో కనిపించే సైద్ధాంతిక స్పష్టత, మేధోపటిమ. రెండోది రాజకీయాల్లో తాను భావించిన బూటకపు లౌకికవాదాన్ని ప్రశ్నించే ధైర్యమని వివరించారు.

ఎమర్జెన్సీ నుంచి రథయాత్ర వరకు..!

1975 ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం అద్వానీ పోరాడారని మోదీ గుర్తుచేశారు. 1977లో జనతా ప్రభుత్వం ఏర్పడినప్పుడు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అనంతరం కేంద్ర హోంమంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారని కొనియాడారు. 1990లో సోమనాథ్ నుంచి అయోధ్య వరకు అద్వానీ చేపట్టిన రథయాత్రను ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కీలక ఘట్టంగా అభివర్ణించారు. ఆ యాత్ర ప్రారంభం నుంచి అమలు వరకు తనకూ భాగస్వామ్యం కలిగిందని మోదీ గుర్తుచేసుకున్నారు. బీహార్‌లో అద్వానీ అరెస్టు కావడం, ఆ తర్వాత రామమందిరం అంశంపై బీజేపీ తీసుకున్న నిర్ణయాలను కూడా ప్రస్తావించారు.

2024లో భారతరత్న..

అద్వానీ నిరాడంబరత, పుస్తక పఠనంపై ఆసక్తి, సినిమా, నాటకాలపై అభిరుచిని కూడా ప్రధాని మోదీ తన వ్యాసంలో ప్రస్తావించారు. ఆయన రచించిన 'మై కంట్రీ, మై లైఫ్' పుస్తకం ఆయన చరిత్రపై ఉన్న అవగాహనకు నిదర్శనమని పేర్కొన్నారు. అద్వానీ సతీమణి కమలా అద్వానీ తన ప్రజా జీవితమంతా ఆయనకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్నారు. 2024లో భారత ప్రభుత్వం ఎల్.కే. అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేసింది. ప్రస్తుతం ఆయన 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మంచి ఆరోగ్యంతో మరిన్ని సంవత్సరాలు దేశ ప్రజలకు స్ఫూర్తినివ్వాలని మోదీ ఆకాంక్షించారు.

రూ.500 నోట్లను రద్దు చేయాలి..
పెద్ద నోట్ల అంశాన్ని మరోసారి తెరపైకి తెచ్చిన చంద్రబాబు

రూ.100, రూ.200 నోట్లను మాత్రమే చలామణిలో ఉంచాలన్న చంద్రబాబు

పెద్ద నోట్ల రద్దు, డిజిటల్ లావాదేవీల పెంపుతోనే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని స్పష్టీకరణ

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఓట్ల శాతం పెరిగిందని వెల్లడి

2024 ఎన్నికల కంటే 3.6 శాతం పెరిగి 58.9 శాతానికి చేరిందన్న సీఎం

రాష్ట్రవ్యాప్తంగా 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 575 స్థానాలను కూటమి గెలుచుకుందని వెల్లడి

100 మున్సిపల్ మేయర్, ఛైర్‌పర్సన్ స్థానాల్లో కూటమి 94 స్థానాలను కైవసం చేసుకుందని వివరణ



దేశంలో రూ.500 నోట్లను రద్దు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మరోసారి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో కేవలం రూ.100, రూ.200 విలువ కలిగిన కరెన్సీ నోట్లను మాత్రమే చలామణిలో కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి డిజిటల్ కరెన్సీపై సమర్పించిన నివేదికను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పెద్ద నోట్లను రద్దు చేయాలనే అంశంపై తాను నిరంతరం మాట్లాడుతుంటానని స్పష్టం చేశారు. "రూ.500, రూ.1,000, రూ.2,000 నోట్లను పూర్తిగా రద్దు చేయాలి. కేవలం రూ.100, రూ.200 నోట్లను మాత్రమే ఉంచాలి" అని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దుతో నగదు వినియోగాన్ని నియంత్రించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం ద్వారా అవినీతిని సమర్థవంతంగా అరికట్టవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తే సంపద సృష్టి, పేదరిక నిర్మూలన కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి.. ధన బలాన్ని పూర్తిగా నియంత్రించగలిగిందని చంద్రబాబు తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం కూటమి విజయాన్ని మాత్రమే కాకుండా మంచి పాలన, సామాజిక న్యాయం, సూతన నాయకత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని చెప్పారు. 2024 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయేకు ప్రజా మద్దతు మరింత పెరిగిందని ఆయన వివరించారు. పట్టణ స్థానిక సంస్థలు, పరిషత్ ఎన్నికలు రెండింటినీ కలిపి ఎన్డీయే కూటమికి 58.9 శాతం ఓట్లు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. 2024 ఎన్నికల్లో వచ్చిన 55.3 శాతం ఓట్లతో పోలిస్తే ఇది 3.6 శాతం పెరిగిందన్నారు. ఇదే సమయంలో వైసీపీ ఓట్ల శాతం 39.81 శాతం నుంచి 33.56 శాతానికి పడిపోయిందని, అంటే 6.25 శాతం తగ్గిందని చెప్పారు. ఫలితంగా స్థానిక సంస్థల పోరులో కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల తేడా 25.34 శాతంగా నమోదైందని వివరించారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 59.9 శాతం ఓట్లు సాధించగా, వైసీపీకి కేవలం 34.3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సీఎం తెలిపారు. పట్టణాల్లో కూటమి ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి 57.6 శాతం, వైసీపీకి 39.7 శాతం ఓట్లు దక్కగా.. కూటమి 87.5 శాతం స్ట్రైక్ రేట్ నమోదు చేసిందని చెప్పారు. కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల వ్యత్యాసం పట్టణాల్లో 25.6 శాతంగా, గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంగా ఉందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 659 జడ్పీటీసీ స్థానాల్లో కూటమి ఏకంగా 575 స్థానాలను కైవసం చేసుకుందని ముఖ్యమంత్రి చెప్పారు. మొత్తం 28 జిల్లాల్లో 27 జిల్లాల్లో కూటమి పూర్తి ఆధిపత్యం సాధించిందని, ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే వైసీపీ అధిక జడ్పీటీసీ స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. ఏడు జిల్లాల్లో వైసీపీ ఒక్క జడ్పీటీసీ సీటును కూడా గెలవలేకపోయిందని వివరించారు. అలాగే, 9,818 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి 7,803 స్థానాలను గెలుచుకుందని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతం మండల పరిషత్ అధ్యక్ష పదవులు కూటమికే దక్కనున్నాయని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించిందని చంద్రబాబు పేర్కొన్నారు. మొత్తం 100 మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవుల్లో కూటమి 94 స్థానాలను గెలుచుకుంది. ఇందులో 13 మేయర్ స్థానాల్లో 12 స్థానాలు, 87 ఛైర్‌పర్సన్ స్థానాల్లో 82 స్థానాలు కూటమి ఖాతాలో పడ్డాయి. పార్టీల వారీగా చూస్తే తెలుగుదేశం పార్టీ 70, జనసేన 20, బీజేపీ 4 మేయర్/ఛైర్‌పర్సన్ స్థానాలను దక్కించుకున్నాయి. మొత్తం 3,941 వార్డుల్లో కూటమి 3,233 వార్డులను (82 శాతం) గెలుచుకుంది. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కూటమి కౌన్సిల్ మెజారిటీ సాధించగా, 16 మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులనూ క్లీన్ స్వీప్ చేసింది. మరోవైపు, వైసీపీ కేవలం నాలుగు పట్టణ స్థానిక సంస్థలను, 558 వార్డులను మాత్రమే గెలుచుకుందని, 22 పట్టణాల్లో ఒక్క వార్డు కూడా గెలవలేకపోయిందని ముఖ్యమంత్రి తెలిపారు.

మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు...





మాదాపూర్ లోకల్ గైడ్: మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్‌లో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎలిమేలా నర్సింహా (జ్యాక్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదర్ సమ్మేలోనికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు అంజయ్య, వెంకన్న, తదితరులు పాల్గొని చూసి సంతోషించారు సేవకులు మాట్లాడుతూ పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం: బండి సంజయ్
కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన
కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం
కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ



కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\